చందా వివరములు
ఆంధ్ర దిన పత్రిక
(అడ్వాన్సుగా సంవత్సరానికి మాత్రమే)

	రూ.	అ.	పై.
సంవత్సర చందా ...	26	0	0
అర్ధ సంవత్సర చందా ...	13	8	0
మూడు మాసముల చందా ...	6	12	0
నెల చందా	2	4	0

విడి ప్రతి ఆదివారం 2 అణాలు,
ఇతర దినములు 1 అణా.
మేనేజరు, ఆంధ్ర పత్రిక, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

300969

కె. వీరోగారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
పెంట్రుకలనురాలనీయదు
తలబాధలనునివారించును

The Andhra Patrika - Madras సంపుటం 43. సంచిక 279 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారం 11-1-1957 Reg. No. M. 1118 6 పేజీలు 1 అణా

ఆహారం అందరి అందుబాటులో ఉంచే సంకల్పం: ప్రతిసంకల్పం

ధాన్యం ధరలు హెచ్చుగానే వుండాలి

తగ్గించాలనేవారిపై వ్యవసాయ మంత్రి తిమ్మారెడ్డి విమర్శ

ఏలూరు, జనవరి 6: "వైద్యులు, న్యాయవాదులు, హెచ్చుమొత్తాలు అడిగితే ఎవరూ నోరెత్తరు. కాయకష్టం చేసి, ఎన్నో అవస్థలు పడి పండించే పంటకు, రైతు తనకు తోచినధర అడిగితే అందరు తప్పుపట్టుకుని విమర్శిస్తారు. ఇంతకూ ధరలు నిర్ణయించే అధికారం వినియోగదారులదే అయితే అన్నిసరుకులకు, అన్నిలావాదేవీలకు, వారిష్టంవచ్చిన ధరలే, రుసుములే, నిర్ణయిస్తే, ధాన్యానికికూడా అలాగే చేయవచ్చు" అని వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డి నిన్న జిల్లా వ్యవసాయ, పశు, మత్స్య, ఫలపుష్ప ప్రదర్శన ప్రారంభిస్తూ చెప్పారు.

ధాన్యంధరల గురించి అందరూ తలా కరకంగా వ్యాఖ్యానిస్తున్నారని, తాను మళ్ళీ మళ్ళీ ధాన్యం ధర హెచ్చుగానే వుండాలని కోరుకుంటున్నానని కూడా చెప్పారు.

శ్రీ తిమ్మారెడ్డి యీ ఉదయం వచ్చారు. జిల్లా కలెక్టరు, పోలీసుసూపరింటెండెంటు, పార్లమెంటు, శాసన సభ్యులు స్వాగతమిచ్చారు.

ప్రదర్శన ప్రారంభోత్సవానికి శ్రీ జవ్వాది లక్ష్మయ్య అధ్యక్షత వహించారు. శ్రీ జంగా సుబ్బారావు, శ్రీ పెమ్మరాజు రామారావు, శ్రీ వల్లూరి నరసింహారావు స్వాగతమిచ్చారు. వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ యం. సోమయ్య అధికోత్పత్తిలోబహుమతులు పొందిన వారి పేర్లు తెలిపారు. శ్రీ భూపతిరాజు సుబ్బతాతిరాజు, శ్రీ కె. జానకి రామయ్యలకు మంత్రి బహుమతులు పంచారు.

రైతు ఎక్కువధర కోరడం తప్పుగాదు

శ్రీ తిమ్మారెడ్డి ప్రారంభంచేస్తూ ఇటువంటి ప్రదర్శనలు గ్రామప్రాంతాలలో ఎక్కువగా ఏర్పాటు చేయాలన్నారు. ఉపన్యాసాలకు గాక మనిషి బాగా పండించాడా లేదా ఏ వృత్తిలోనైనా బాగా నేర్చుకలిగి వున్నాడా లేదా, అనే విషయాలకు ప్రాముఖ్యం ఇచ్చేరోజులు రాగలవని, రైతులు సంఘటితులై తమ కోర్కెలు సాధించుకోవాలన్నారు. దాదాపు 15 సంవత్సరాల అనుభవంగల ఉద్యోగి అధికవేతనం తీసుకుంటున్నప్పుడు, చిరకాలాను భవంగల రైతు తన కష్టానికి తగిన ప్రతిఫలం కోరడంలో తప్పు లేదన్నారు. ఆర్థిక పరిస్థితుల మూలంగా కేంద్రసహాయం రాష్ట్రప్రభుత్వం పొందలేక పోతోందన్నారు. వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం సహాయం చేస్తుందని, పశుసంపద బాగా అభివృద్ధి చేసేందుకు క్రద్ధ వహించాలని కోరారు.

శ్రీ జగన్నాధావారి వందన మర్పించారు.

శ్రీ తిమ్మారెడ్డి ప్రదర్శనంలోని వివిధ శాఖలను చూశారు. మధ్యాహ్నం దెందులూరు గ్రామానికి మంత్రి వెళ్ళారు. రైతులు, పంచాయతీ సంఘం వినతిపత్రాలు సమర్పించారు.

శ్రీ తిమ్మారెడ్డి సమాధానమిస్తూ గ్రామంలో పశువుల ఆస్పత్రికంటే నిపుణుడైన కంపౌండరు ఆధ్వర్యంలో ఒక చికిత్సాకేంద్రం ఏర్పరచే విషయం ఆలోచిస్తామన్నారు. తాలూకాలో పంచదార ఫ్యాక్టరీ ఏర్పాటుకు సహాయం చేస్తామని అన్నారు.

అమెరికా పారిశ్రామిక వేత్తల రాయబారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జనవరి 10: అమెరికా ఉక్కు సంస్థ (స్టీల్ కార్పొరేషన్) అధ్యక్షుడు శ్రీ బెంజమిన్ ఫెయిన్‌లెస్ నాయకత్వం క్రింద ప్రముఖ అమెరికా పారిశ్రామికవేత్తల రాయబార వర్గం న్యూఢిల్లీకి జనవరి 22 వ తేదీన రానున్నారు. వారు ఢిల్లీలో ఉన్న మూడు రోజులలో కేంద్ర ఆర్థిక, వాణిజ్య శాఖల మంత్రులతో సంభాషణలు జరుపుతారు.

ఫోర్డ్ ఫౌండేషన్ సంస్థ వారు కూడా కార్మిక ప్రతినిధివర్గాన్ని భారతదేశానికి పంపడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రతినిధివర్గంలో ముప్పుడు అమెరికనులు, ఒక బ్రిటన్, ఇరువురు స్వీడన్ కార్మికులు ఉంటారు.

కార్మికుల విద్యాభివృద్ధికి భారత ప్రభుత్వ కార్మికశాఖ ఒక పథకం తయారుచేస్తున్నది. ఈపథకం తయారు చేయడంలో కార్మికశాఖకు ఆ కార్మిక ప్రతినిధివర్గం తోడ్పడగలదు.

రంజీట్రోఫీ క్రికెట్ పోటీకి సన్నాహాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జనవరి 10: రంజీట్రోఫీ క్రికెట్ టూర్నమెంటులో ఆంధ్రకు, తిరువాన్కూర్ కొచ్చిన్‌కు ఇక్కడ జనవరి 12 నుంచి 15-వ తేదీవరకు జరుగనున్న పోటీకి పబ్లిక్ వర్క్స్ శాఖ ఆటస్థలములో అన్ని యేర్పాట్లు పూర్తిఅయినవి. ఆంధ్రజట్టు, తిరువాన్కూరు కొచ్చిన్‌జట్టు నేటి ఉదయం గుంటూరుకు వచ్చారు. ఆంధ్ర క్రికెట్ సంఘ కార్యదర్శి శ్రీ వై. అబద్ధయ్య వారికి స్వాగతం ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ స్థానిక స్వపరిపాలన శాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి హైదరాబాదునుంచి గుంటూరుకు 12వ తేదీ ఉదయం రానున్నారు. శ్రీ బ్రహ్మానంద రెడ్డి యీ క్రికెట్ పోటీకి ప్రారంభోత్సవం జరుపుతారు.

హ్యూన్‌త్సాంగ్ అవశేషాలు

పాట్నా, జనవరి 9: ఏడవ శతాబ్దంలో భారతదేశం పర్యటించిన చైనా యాత్రికుడు హ్యూన్‌త్సాంగ్ అవశేషాలను యీనెల 12 వ తేదీన శ్రీ నెహ్రూ స్వీకరిస్తారు.

చైనాతరఫున వీటిని శ్రీ దలైలామా సమర్పిస్తారు.

మధ్యాహ్నం సహకార కేంద్ర బ్యాంకులో శ్రీ తిమ్మారెడ్డి సూర్యనారాయణ అధ్యక్షతన వ్యవసాయదారుల గోష్ఠి జరిగింది. శ్రీ తిమ్మారెడ్డి ఉపన్యసిస్తూ రైతులు రాజకీయపక్షాల స్వార్థాలకు లోనుగాక స్వతంత్రంగా వున్న వ్యవసాయదారుల సంస్థలో చేరి తమ కోర్కెలు సాధించుకోవాలన్నారు.

శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడు వందనమర్పించారు.

పురపాలక సన్మానం

తరువాత పురపాలక సన్మానం జరిగింది. శ్రీ దామరాజు వెంకట్రావు సన్మానపత్రం సమర్పించారు.

శ్రీ తిమ్మారెడ్డి సమాధానమిస్తూ స్థానిక సంస్థలు పొదుపుగా ఖర్చుచేయాలని, అన్నిటికీ కంట్రాక్టర్ల పద్ధతికంటే స్వయంగా విచారించి కొన్నిపనులు చేస్తూ వుండాలని కోరారు.

మంత్రి పూలదండను, వెండికత్తెరను వేలం వేయగా వచ్చిన రు 45 సేవా సమాజానికిచ్చారు.

అమెరికా గోధుమ బర్మా బియ్యం దిగుమతి

ధరల అదుపుకు ప్రభుత్వ చర్య

న్యూఢిల్లీ, జనవరి 9: ఆహార ధాన్యాలధరలు, ఎంత మాత్రం పెరగకుండా నిరోధించటానికి ప్రభుత్వం, బియ్యం, గోధుమలను, యీ సంవత్సరం అధికంగా దిగుమతి చేస్తుందని నమ్మకంగా తెలుస్తున్నది.

ఈ సంవత్సరం, బర్మానుంచి అయిదులక్షల టన్నుల బియ్యాన్ని దిగుమతిచేయటం జరుగుతుందని భావిస్తున్నారు.

1956 లగాయతు 1960 వరకు యీ అయిదేళ్ళలో, బర్మానుంచి 20 లక్షల టన్నుల బియ్యాన్ని దిగుమతి చేసుకోటానికి, భారతప్రభుత్వం, బర్మాతో ఒక ఒడంబడిక చేసుకున్నది.

గత సంవత్సరం, బర్మానుంచి 3 లక్షల టన్నుల బియ్యాన్ని దిగుమతి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో 280 వేల టన్నులనుమాత్రం దిగుమతిచేయటం జరిగింది. మిగిలిన 20 వేలటన్నులను ప్రభుత్వం, ఈ నెల్లోనే తెప్పిస్తున్నది. ఈ సంవత్సరం మొత్తం మీద 5 లక్షల టన్నుల బియ్యాన్ని బర్మానుంచి దిగుమతి చేయాలని ప్రభుత్వం నిశ్చయించింది.

అమెరికా, చైనా బియ్యం కూడా

ఇటీవల అమెరికా, భారతదేశాల మధ్య జరిగిన ఒడంబడిక ప్రకారం ప్రభుత్వం, అమెరికానుంచి, రెండు లక్షల టన్నుల బియ్యాన్ని కొన్నది. ఈ సరుకు జనవరి, ఏప్రిల్ మాసాల మధ్య మనకు అందుతుందని భావిస్తున్నారు. ఇదికాక చైనానుంచి మరో 60 వేల టన్నుల బియ్యాన్ని భారతదేశం చేరం చేసింది.

35 లక్షల టన్నుల అమెరికా గోధుమలు

అమెరికా, భారత ఒడంబడికను అనుసరించి ప్రభుత్వం రెండేళ్ళలో 35 లక్షల టన్నుల గోధుమలను, అమెరికా నుంచి దిగుమతి చేసుకుంటుంది.

జూలై వరకు 15 లక్షల టన్నులను కొనటానికి అమెరికా అనుమతించింది. ఇందులో కొంత భాగాన్ని భారతదేశం అప్పుడే తెప్పించుకున్నది. మిగతా 20 లక్షల టన్నుల కొనుగోలు, ఆగస్టు నుంచి కొనసాగుతుంది. మొత్తం మీద భారత దేశం, ప్రతి నెలా రెండు లక్షల టన్నుల గోధుమలను కళ్ళజూస్తుంది. ఆస్ట్రేలియా, తదితర దేశాలనుంచి గూడా ప్రభుత్వం, పెద్ద మొత్తాల్లో గోధుమలను దిగుమతి చేసుకుంటుందని అనుకుంటున్నారు. ఈ మాసం 80 వేల టన్నుల గోధుమలను ప్రభుత్వం ఆస్ట్రేలియాలో వేరం చేసింది. వీటి రవాణా గూడా ఆరంభం అయింది.

విస్తరణ కేంద్రాల్లో అధికారులకు శిక్షణ

న్యూఢిల్లీ, జనవరి 9: సమాజ అభివృద్ధి, జాతీయ విస్తరణ కేంద్రాల్లో, ఆయా రాష్ట్రాలకు చెందిన అధికారులకు (సివిల్ సర్వీసు) శిక్షణ యివ్వాలని కేంద్రప్రభుత్వం, రాష్ట్రాలకు సూచించింది. ఈ అధికారుల సూచనలు శిక్షణలో యిదొక భాగంగా ఉంటుంది.

వీరు ఏదోఒక సమయంలో గ్రామ కార్యకర్తలుగాను, కేంద్ర అభివృద్ధి అధికారులుగాను (బ్లాక్ డెవలప్‌మెంటు) పనిచేయవలసి ఉంటుందని ప్రభుత్వ ప్రకటనలో ఉన్నది.

శ్రీ శైల దేవాలయ సముద్ధరణ సంఘం

హైదరాబాదు, జనవరి 10: శ్రీ శైల దేవాలయం సముద్ధరణ సంఘం ఈనెల 30 తేదీ ఇక్కడ సమావేశమవుతుంది.

యెమెన్‌పై దురాక్రమణ

సమితి అరికట్టాలని విజ్ఞప్తి

లండన్, జనవరి 9: బ్రిటన్ దురాక్రమణను అరికట్టవలసిందిగా యెమెన్ ప్రభుత్వం ఐక్యరాజ్యసమితికి విజ్ఞప్తి చేసింది, కైరో రేడియో ప్రకటించింది.

బ్రిటన్‌పై యెమెన్ ఫిర్యాదును, కైరోలోని యెమెన్ ప్రతినిధి శ్రీ అబ్దుల్ రహ్మాన్ అబుతాలబ్ పంపారు.

బ్రిటిష్ దురాక్రమణ ప్రపంచశాంతికి ముప్పుఅని వీరు ఫిర్యాదుచేశారు.

శ్రీ అబుతాలబ్ ఇవాళ సోవియట్ రష్యా రాయబారి శ్రీ కిసిలెవ్‌ను నాలుగుసార్లు కలుసుకున్నారు.

యెమెన్ పట్టణాలపై బ్రిటిష్ విమానాలు ఇంకా బాంబులుప్రయోగిస్తూనే ఉన్నాయని, పశ్చిమ జర్మనీలోని యెమెనులిగేషన్ ఇవాళ ప్రకటించింది.

ఏడెన్‌లోని ప్రజలు కొందరు బ్రిటిష్ పాలకులపై తిరుగబడి, కొన్ని బ్రిటిష్ టాంకులను ధ్వంసం చేశారట.

యెమెన్‌పై ప్రత్యారోపణ

యెమెన్ సైన్యమూ, ఇతరులూ మళ్ళీ ఇవాళ కూడా ఏడెన్‌లోని గ్రామాలపై దాడులు చేస్తున్నారని బ్రిటిష్ ప్రభుత్వం ఆరోపించింది. పదిరోజులుగా ఈ దాడులు జరుగుతున్నాయట.

దాడిచేసి వచ్చిన యెమెన్ సైనికులను ప్రతిఘటించడానికి బ్రిటిష్ విమానాలను (జెట్ యుద్ధ విమానాలను) ప్రయోగించినట్లు బ్రిటన్ ప్రకటించింది.

యెమెన్‌లో సైనిక సమీకరణ జరుగుతున్నట్లు వార్తలు ఏడెన్‌కు వస్తున్నాయి.

టోగోలాండ్‌లో విషయ సేకరణ

అమెరికా సూచనకు భారత ఆమోదం

న్యూయార్కు, జనవరి 9: ఫ్రెంచి టోగోలాండ్‌లో రాజ్యాంగ స్థితిని గమనించి నివేదించడానికి ఒక సమితి సంఘాన్ని సంపాలని అమెరికా చేసిన సూచనకు సమితి ధర్మకర్తృత్వ సంఘంలో భారత ప్రతినిధి ఆమోదించారు. కాని అమెరికా ప్రతిపాదించిన తీర్మాన పాఠానికి ఒప్పుకోలేదు. అమెరికా సూచనను చేర్చి భారత తీర్మానాన్ని సవరించి ప్రతిపాదించారు.

నేతి బీరకాయ

భారత తీర్మానాన్ని వివరిస్తూ, ఫ్రెంచి ప్రభుత్వం "టోగోలాండ్ ఆటోనమస్ రిపబ్లిక్" అంటూ ప్రకటిస్తున్న ప్రాంతానికి స్వపరిపాలన (ఆటోనమస్) లేదు. అది రిపబ్లిక్ అంత కంటెకాదు అని శ్రీ కృష్ణమీనన్ అన్నారు.

టోగోలాండ్‌కు ఫ్రెంచి పాలకులు ఇచ్చినది స్వాతంత్ర్యమూ కాదు, స్వపరిపాలనా కాదన్నారు.

అందువల్ల సమితి ధర్మకర్తృత్వాన్ని సమాప్తం చెయ్యకూడదని వాదించారు.

ఈ తరకోస్తాలో చెదురుగా జల్లులు

మద్రాసు, జనవరి 10: మద్రాసు నగరానికోస్తాలోను ఈ తరకోస్తాలోను 11 వ తేదీ సాయంత్రంలోగా అక్కడక్కడ కొద్దిగా చుంపరలు పడవచ్చును.

ఆల్జీరియాను ఫ్రాన్స్ వదలదు

సోషలిస్టు ప్రధాని మోలే ప్రకటన

పారిస్, జనవరి 9: ఆల్జీరియాను ఫ్రాన్సు ఎన్నడూ వదులుకోదని, యుద్ధ విరమణ అనంతరం మూడు నెలల్లో స్వతంత్రమైన ఎన్నికలను జరిపిస్తుందని ఫ్రెంచి సోషలిస్టు ప్రధాని శ్రీ మోలే నేడు నిశ్చయం చేశారు.

ఈ సందర్భంలోనే, ఆయన ఆల్జీరియా విప్లవకారులను యుద్ధాన్ని విరమించవలసిందిగా కోరారు.

ఆల్జీరియా సమస్యను విచారించడానికి సమితికి తావాత్తులేదని, సమితి ఈ సమస్యను గుర్తించి ఎటువంటి తీర్మానం చేసినా, ఫ్రాన్సు అవమానించదని, తిరస్కరిస్తుందని చెప్పారు.

ఆల్జీరియాలో యూరోపియన్‌లు, ముస్లింలను దోస్తున్నారన్న మాటను అంగీకరిస్తూ, ఇక ఎప్పుడు అట్లా జరగనీయమని, అట్లాగే అక్కడి ముస్లింలు యూరోపియన్‌లను నాశనం చేస్తామన్నా సహించం అని శ్రీ మోలే అన్నారు. ఆల్జీరియా జనాభాలో 12 లక్షల మంది యూరోపియన్‌లు. 88 లక్షలమంది ముస్లింలు.

బ్రిటిష్ ప్రధానమంత్రి ఈడెన్ రాజీనామా

బట్లర్‌కు అవకాశం

లండను, జనవరి 9: బ్రిటిష్ ప్రధానమంత్రి సర్ ఆంతోనీ ఈడెన్ ఈవేళ రాత్రి తమ పదవికి రాజీనామా ఇచ్చారు.

రాజీనామాకు తమ అనారోగ్యం కారణమని శ్రీ ఈడెన్ ప్రకటించారు.

కామన్సుసభా నాయకుడు శ్రీ ఆర్. ఏ. బట్లర్ ప్రధాని కావచ్చునని ఇక్కడ చాలమంది అభిప్రాయం.

శ్రీ ఈడెన్ రాజీనామా ఇచ్చినందువల్ల, వెంటనే పార్లమెంటును రద్దుపరచి ఎన్నికలు జరపాలని, పార్లమెంటులోని కార్మికపక్ష నాయకుడు శ్రీ గైట్‌స్కెల్ సూచించారు.

శ్రీ ఈడెన్ రాజీనామా ప్రకటనలో కాని, రాజకీయవర్గాల అభిప్రాయాలలో కాని, ఎన్నికల ప్రసక్తి లేదు.

శ్రీ ఈడెన్ ఆరోగ్యస్థితి సరిగా లేదని ముగ్గురు వైద్యులు ప్రకటించారు. 1953లో శ్రీ ఈడెన్ శస్త్రచికిత్స చేయించుకున్నారు. అప్పటి ఆనారోగ్య లక్షణాలు ఇప్పుడు తిరిగి కనపడుతున్నవనీ, శ్రీ ఈడెన్ ప్రధానమంత్రి కర్తవ్యాలు ఇంక నిర్వహించలేకనీ, వైద్యులు ప్రకటించారు. అయితే ప్రస్తుతంలో, శ్రీ ఈడెన్ చికిత్సకోసం వైద్యాలయంలో ప్రవేశించే సూచన కనపడదు.

శ్రీ ఈడెన్ వయస్సు 59 సంవత్సరాలు.

1955 ఏప్రిల్ నెలలో సర్ విన్‌స్టన్ చర్చిల్ రాజీనామా ఇచ్చినపుడు, చర్చిల్ మంత్రివర్గంలో విదేశాంగ మంత్రిగా ఉంటూవచ్చిన శ్రీ ఈడెన్ ప్రధానమంత్రి అయినారు. 1956 మే నెలలో బ్రిటన్‌లో ఎన్నికలు జరిగాయి. ఎన్నికలలో కన్సర్వేటివ్ పార్టీ గెలిచింది. శ్రీ ఈడెన్ కొత్త మంత్రి వర్గాన్ని నిర్మించారు. శ్రీ ఈడెన్ సుమారు ఏడాదిపైన తొమ్మిదిమాసాలు ప్రధానమంత్రిగా ఉన్నారు.

ఈజిప్టుపై చర్య; ఇండోచీనా శాంతి

1956 అక్టోబరులో శ్రీ ఈడెన్ ఈజిప్టుపైకి బ్రిటిష్ వైమానిక, నౌకా, సైనిక దళాలను దాడికి పంపారు. ఇజ్రేల్ దురాక్రమణతో ప్రారంభమైన, ఇజ్రేల్-ఈజిప్టు యుద్ధాన్ని వెంటనే అంతమొందించడానికి అంటూ, శ్రీ ఈడెన్ ఫ్రాన్స్ సహకారంతో ఈజిప్టుపై సైనికచర్యకు దిగారు.

ఈ సైనికచర్యకు దిగినప్పుడు, 4 వ పేజీ 2 వ కాలం చూడుడు



రాజమండ్రి శ్రీ గౌతమీ జీవ కారుణ్య సంఘానికి రు. 15000 కిమ్మతుగల భవనం దానం చేసిన శ్రీ కొనుమిల్లి వెంకటనర్సమ్మ (కృష్ణాపురం.)

ప్రకటన

ఉరవకొండ (అనంతపురంజిల్లా)లో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు శ్రీ బి. హెచ్. చెన్నబసన్న గారిస్థానే శ్రీ బి. కరిబసప్ప గారు 9-1-57 తేదినుండి మా న్యూస్ వెండరుగ నియమింపబడిరి.

* * *

కనిగిరి (నెల్లూరు జిల్లా)లో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంతిబాధ్యతపై విక్రయించుకొనుటకు శ్రీ చి. రాధాకృష్ణమూర్తి గారి స్థానే శ్రీ పి. లక్ష్మణస్వామిగారు 11-1-57 తేదినుండి మా న్యూస్ వెండరుగ నియమింపబడిరి.

కావలెను

ఈ క్రింది స్థలములలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
కోకవరం	తూర్పు గోదావరి
ప్రత్తిపాడు	,,
కోరుకొండ	,,
రాజానగరం	,,

మేనేజర్, ఆంధ్రపత్రిక.

ఆంధ్ర యూనివర్సిటీ

టెండరు నోటీసు

ఆంధ్ర యూనివర్సిటీలో లైబ్రరీ భవన నిర్మాణమునకై, రిజిస్ట్రార్, ఆంధ్ర యూనివర్సిటీ వాల్తేర్ - వారిచే సీలువేసిన టెండర్లు 4-2-57 సా. 4 గంటల లోపల ఆందుకొనబడును. టెండర్లను స్పెసిఫికేషన్లకు రిజిస్ట్రార్ వారికి దరఖాస్తు చేస్తూ రూ. 300 పై చిలుకు విలువగల డిరఫ్టుతో పంపి కొనవలెను.

డి. సింహాద్రిరావు,
ఇన్‌చార్జి రిజిస్ట్రార్.

సింధియా

మదరాసు/రంగూన్

ఎం. వి. "బోనావటి"

సైగోనుకు తే 21-1-1957 న బయలుదేరును.

తతర్ల వివరములకు వ్రాయండి.

శ్రీ కె. ఎల్.

కే. పి. పి. షేక్ మహమ్మద్ కాదర్ & కంపెనీ,

41, తంగిశెట్టి వీధి, మదరాసు 1.

తంతి: "JALANATH"

ఫోన్: నెం. 4972/8

ఇతర ప్రయాణీకుల బ్రోకర్లు:

ఎ. ఎస్. నరసింహం చెట్టి మార్కెర్ అండ్ కో.,

289, అంగప్పనాయకన్ వీధి మద్రాసు 1.

తంతి: "PEACE" ఫోన్ నెం. 4728



అతిమూత్ర వ్యాధి

నెమ్మదించును

మూత్రంలో చక్కెరపోకుండ అతిమూత్ర వ్యాధి (DIABETES) అంటారు. ఇది మంచి ఉత్సాహకరమైన వ్యాధి అంటే, దీని పాలబడినవారు ఆరోగ్యారోగ్యముతోనే అనేక సంవత్సరాలు బ్రతుకుతారు. తగ్గిన్నా లక్షణాలలో ముఖ్యమైనది ఎక్కువగా దాహం, ఆకలి, తరచుగా చక్కెరతోగాని, లేక చక్కెరలేకుండ గాని మూత్రం అయిన వెడలటము, దురద మొదలైనవి. వీటన్ తాగడం అనేక సంవత్సరములు పరిశోధనల ఫలితంగా తయారు కానిది కనుక. దీన్ని వాడటంవల్ల నేనను నేను మందిమృత్యువుకు బహుమందు అయినవన్నారు. దీన్ని వాడితే రెండవసారి మూడవ రోజు మందేమూత్రంలో చక్కెర తగ్గింది. అత్యధిక మూత్రంకూడా నివారిస్తుంది. మూడురోజుల తర్వాత మీకు బాగా తేలిక ఇస్తుంది. దీనికి మత్తుంలేదు. ఇన్‌జెక్షన్లు అవసరం లేదు. వివరములు గల ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపెదము.

పెద్ద సీసా ఖరీదు రు. 6-12-0 లు.

స్టాకిస్టు కావలెను ఉచితము.

Venus Research Laboratory (A.P.)
P. O. Box No. 387, Calcutta

ఆయుర్వేద పట్టభద్రుల ఇబ్బందులు

ప్రభుత్వానికి విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 6: ఆయుర్వేద కళాశాలల పట్టభద్రుల సంఘ తృతీయ వార్షికోత్సవం గతి నెల 30 న శ్రీ మేకా కొమ్మనుల వెంకటశాస్త్రి అధ్యక్షతన జరిగింది.

శ్రీ గూడూరి నమశ్శివాయ పతాకోత్సవం చేశారు. శ్రీ ఓరుగంటి వెంకట సుబ్రహ్మణ్య శర్మ స్వాగతమిస్తూ పట్టభద్రుల ఇబ్బందులు వారి కోర్కెలు, కర్తవ్యాలు, వివరించారు. శ్రీ కంభంమెట్టు విష్ణువర్ధన రావు ప్రారంభం చేస్తూ ఆయుర్వేద బిల్లులో కళాశాల పట్టభద్రులకు స్థానం కల్పించనందుకు విచారం వెల్లడిస్తూ తమవాక్కుల సాధనకై ప్రభుత్వంతో సంప్రతించాలని కోరారు. అధ్యక్షుడు మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యులు కొందరు అల్లోపతీ మందులు వాడటం విమర్శించారు.

శ్రీ కొనులనాటి ఆంజనేయశర్మ నివేదిక చదివారు.

ద్వితీయ ప్రణాళికా కాలంలో నెలకొల్పే వైద్యాలయాల్లో సగమైనా ఆయుర్వేద వైద్యశాలయా లుండాలని, అందులో ఆయుర్వేద పట్టభద్రులనే చికిత్సకులుగా నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఆయుర్వేద కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలని పట్టభద్రులకు, ఇతర చికిత్సకులకు ఉద్యోగాలు ఖాయం చేయాలని కోరుతూ తీర్మానించారు.

నూతన కార్యవర్గ అధ్యక్షు కార్యదర్శులుగా గొనెళ్ల వంకటేశ్వర్లు, కాశులనాటి ఆంజనేయ శర్మగారలను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు-ముక్కొమల వెంకటశాస్త్రి, దమ్మాలపాటి రామారావు గారలు, సహాయ కార్యదర్శులు ఓరుగంటి వెంకట సుబ్రహ్మణ్య శర్మ, రెంటచింతల కృష్ణమూర్తి, గారలు, కోశాధికారి-శ్రీ పిల్లా వెంకటరమణయ్య పాత్రుడు.

మరునాడు ఆరోగ్య మంత్రి శ్రీ మెహిదీనవాజ్‌ను ఒక ప్రతినిధి వర్గం కలుసుకుని వినతి పత్రం సమర్పించారు.

ఆయుర్వేద వైద్యుల ఐక్యమత్యావసరం

విజయవాడ, జనవరి 6: ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి అధ్యక్షు కార్యదర్శులు శ్రీ వి. టి. వి. రామానుజస్వామి శ్రీ కవిరాజమోహన్ గారబార్థం ఇటీవల సభ జరిగింది.

శ్రీ అనిగడ్డ నాగభూషణం స్వాగతమిచ్చారు. శ్రీ దాస్యం వెంకట రామానుజనూరి ప్రముఖులను పరిచయం చేశారు.

శ్రీ కవిరాజ మోహన్ మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యుల పరస్పర సహాయ సహకారం వల్లనే, ఆయుర్వేదం దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. త్వరలో వైద్యుల నడవడి విధానం అమలు జరగగలదనీ, ప్రతి వైద్యునికి తగురక్షణ ఇవ్వడానికి మండలి కృషిచేస్తుందనీ చెప్పారు. శ్రీ పల్లెల శోభనాచల చక్రవర్తి ప్రసంగిస్తూ మండలిని బలపర్చాలని వైద్యులందరకు విజ్ఞప్తిచేశారు. శ్రీ రామానుజస్వామి ప్రసంగిస్తూ ప్రజాభిమానం చూరగొనేందుకు వైద్యులు ప్రయత్నించాలని కోరారు.

శ్రీ మల్లె అప్పలనరసింహం పాత్రుడు వందన మర్పించారు.

తణుకు ఆయుర్వేద సంఘం

తణుకు, జనవరి 6: ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఆయుర్వేద సంఘం విద్యవైద్యులతో మాత్రమే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తాలూకా, పట్టణ ఆయుర్వేద వైద్యులు శ్రీ గంగరాజు వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షతను జరిగిన సమావేశంలో తీర్మానించారు. శ్రీ గోనెళ్ళ వంకటేశ్వర్లు ఆయుర్వేద చట్ట నిబంధనలను విపులీకరించారు. ఆంధ్ర ఆయుర్వేద పరిషత్తు చేసున్న ఆయుర్వేద ప్రచార కృషిని అభినందించారు. శ్రీ చిట్టి యజ్ఞన్న శాస్త్రి తుది పలుకులు చెప్పారు.

పశ్చిమకృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘం

విజయవాడ, జనవరి 7: పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘ సర్వసభ్య సమావేశం జనవరి 16 వ తేదీని విజయవాడలో జరుగుతుంది. రానున్న ఎన్నికలలో కాంగ్రెసు కార్యకర్తలు అనుసరించవలసిన కార్యక్రమం గురించి సమావేశంలో చర్చలు జరుగుతవని కార్యదర్శి శ్రీ రేపాల బుచ్చిరామయ్యశ్రేష్ఠి ప్రకటించారు.

భీమునిపట్నంలో అంబర్‌చర్కా కేంద్రం

భీమునిపట్నం, జనవరి 5: తాలూకా కాంగ్రెసు యాజమాన్యాన మొన్న అంబర్ చర్కా శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటుచేశారు.

సభకు శ్రీ ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు. శ్రీ ఎం. నారాయణరావు సభికులకు స్వాగతం చెప్పారు. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ కె. సూర్యనారాయణ నాయుడు కేంద్రానికి ప్రారంభోత్సవం జరిపారు. శ్రీయుతులు పి. వెంకటరావు, బి. సుబ్రహ్మణ్యం ఆర్. సింగరాచార్యులు, శ్రీమతి ఆదిలక్ష్మి అంబర్‌చర్కా ప్రాముఖ్యాన్ని వివరించారు.

స్త్రీ హత్యా నేరానికి జీవిత ఖైదు

హైకోర్టు అప్పీలులో ఖాయం

హైదరాబాదు, జనవరి 9: గూడలు సుందరమ్మను హత్యచేసిన నేరానికి దోషిగా తేలిన మహలక్ష్మికి పశ్చిమగోదావరి జిల్లా సెషన్సు జడ్జి విధించిన యావజ్జీవిత కారాగార వాస శిక్షను హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ బయర్ హసాన్, పి. జగన్మోహనరెడ్డిగారలు ఖాయం చేశారు.

శిక్షను తగ్గించవలసిందిగా మహలక్ష్మి దరఖాస్తుపెట్టుకోగా హైకోర్టు న్యాయమూర్తులు పై విధంగా తీర్పు చెప్పారు.

గూడల సుందరమ్మను దరఖాస్తుదారు చంపాడని నేరారోపకుల ఆరోపణ. వారు చెప్పిన వివరాలు: "కె. వెంకన్న అనే అతనితో సుందరమ్మకు అక్రమ సంబంధం ఉన్నదని దరఖాస్తుదారు అభిప్రాయ పడ్డాడు. ఈ సంగతి చెప్పి ఆమెను సరిదిద్దించుదామని సుందరమ్మ భర్తవద్దకు మహలక్ష్మి వెళ్ళాడు. తన ఆరోపణను ఆయనకు వివరించాడు. మహలక్ష్మి ఎదుటనే సుందరమ్మను పిలిచి భర్త అడిగాడు. అంతా పట్టేదే నన్నది ఆమె. పైగా ఇటువంటి నిందలను తనపై ప్రచారం చేస్తున్నందుకు మహలక్ష్మిని ఆమె తిట్టింది."

"తన అభిప్రాయాన్ని సుందరమ్మ భర్తకు నచ్చజెప్పలేకపోయానని నిస్పృహతోనైతేనేం, లేదా ఆమె తిట్టినతిట్లకు బాధపడి అయితేనేం ఆ మరునాడు సూర్యాస్తమయం కాబోయే ముందు సుందరమ్మ ఇంటి ప్రాంగణాన మహలక్ష్మి తారట్లాడుతూ సుందరమ్మను భయపెట్టాడు. అంతట్లో ఆమె భర్త బయటికి వచ్చి అక్రమవర్తనకు మహలక్ష్మిని తిట్టాడు. ఆతరువాతి తగాదా జరిగింది. హటాత్తుగా దరఖాస్తుదారు ఒక కత్తి తీసి సుందరమ్మను పొడిచాడు. ఆమె చచ్చిపోయింది."

ఉద్యోగ వార్తలు

హైదరాబాదు, జనవరి 8: నవంబరు 1 నుండి ఆమల్లోకి వచ్చిన బదిలీలు, నియామకాలు!

శ్రీ పి. గోపాలరెడ్డి హైదరాబాదు సి. ఐ. డి. మద్యనిషేధశాఖ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటుగా వ్యవహరిస్తారు.

శ్రీ ఆర్. డి. భోపాల్ హైదరాబాదు పోలీసు రేడియో ఆఫీసరుకు పర్సనల్ అసిస్టెంటుగా వుంటారు.

శ్రీ ఆర్. విశ్వనాథన్‌ను సి. ఐ. డి. స్పెషల్ బ్రాంచి డిప్యూటీ సూపరింటెండెంటుగ నియమించారు.

శ్రీ ఎస్. కె. బెనర్జీని స్పెషల్ బ్రాంచి డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటుగ నియమించారు.

శ్రీ ఎస్. నరసింహమూర్తి హైదరాబాదు ప్రత్యేక సాయుధదళం మొదటి పటాలం అసిస్టెంటు కమాండెంటుగ వుంటారు.

శ్రీ మహమ్మద్ బదిఉద్దీన్, సి.ఐ.డి. నేరవిభాగం డిప్యూటీ సూపరింటెండెంటుగను శ్రీ డి. వి. ఎస్. యన్. గజపతిరాజు, శ్రీ ఎ. వెంకోబారావు స్పెషల్ బ్రాంచి డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటుగ వ్యవహరిస్తారు.

శ్రీ మహమ్మదు ఆమీరుల్లాబేగ్ మద్యనిషేధ సమాచార పోలీసుడిప్యూటీ సూపరింటెండెంటుగా పనిచేస్తారు.

శ్రీ పి. సుందరరామరెడ్డిని స్పెషల్ బ్రాంచి డిప్యూటీ సూపరింటెండెంటుగా నియమించారు.

శ్రీ ఎస్. నరసింహమూర్తి హైదరాబాదు నగరం నేరవిభాగం అసిస్టెంటు కమిషనరుగా వ్యవహరిస్తారు.

శ్రీ ఆర్. పద్మారెడ్డి అంబరుపేట కేంద్ర పోలీసు లైన్స్ అసిస్టెంటు కమాండెంటుగా పనిచేస్తారు.

శ్రీ విద్యాసాగర్ పోలీసు రవాణా ఉద్యోగిగా వుంటారు.

శ్రీ వి. హనుమంతరావు పోలీసు రేడియో ఆఫీసరుపద్ద సాంకేతిక సహాయకుడుగా పనిచేస్తారు.

శ్రీ వి. ఎస్. వెంకటేశ్వరరావు అనుమాన పత్రాలు ప్రభుత్వ పరిశీలకుడుగా పనిచేస్తారు.

శ్రీ ఎస్. ఆర్. మెహతా అపరాధ పరిశోధనశాఖలో పేలిముద్రల విభాగం సూపరింటెండెంటుగా నియమితులయ్యారు.

శ్రీ రాయ్‌లక్ష్మీధరప్రతాప్ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలు కార్యాలయం అకౌంట్సు ఆఫీసరుగా వుంటారు.

శ్రీ కె. యం. వర్గీస్ హైదరాబాదు సాయుధ పోలీసు మొదటి పటాలం కమాండెంటుగా వుంటారు. శ్రీవయ్యన్ జఫర్ రత్నీ, శ్రీ ఎఫ్. బి. పటేలు అసిస్టెంటు కమాండెంట్లుగా వుంటారు.

శ్రీ ఎ. వి. ఆర్. శర్మ హైదరాబాదు, అగ్నిమాపకదళ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్‌కు పర్సనల్ అసిస్టెంటుగా నియమించారు.

నిజామాబాదు జిల్లా పోలీసు సూపరింటెండెంటుగా పనిచేసిన శ్రీ ఎ. ఓబులరెడ్డిని నెల్లూరు తిరుపతి సబ్ డివిజన్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటుగా నియమించారు.

రివిన్యూశాఖ

శ్రీ బాలరాజును కేలవు ఆనంతరం నెల్లూరు పెద్దపల్లి డిప్యూటీ కలెక్టరుగా నియమించారు.

విద్యాశాఖ

విద్యాశాఖ డైరెక్టరుకు పర్సనల్ అసిస్టెంటుగావున్న శ్రీ కె. పిచ్చురామయ్యను తాత్కాలికంగా ప్రమోటు చేసి గోదావరి డివిజన్ స్కూల్సు ఇన్‌స్పెక్టరుగా నియమించారు.

సాహిత్యవిలువను సృష్టించే రచనలు

కాళోజీ ప్రసంగం

హైదరాబాదు, జనవరి 9: "సర్వాంగసుందరమూ, సర్వవిధి పరిపుష్టమూ అయిన రచనలోని ప్రతిభా ప్రత్యేకతలే ఆ సాహిత్యపు విలువలను సృష్టిస్తవి" అని జజ్జాసాహితి అధ్యక్షస "ఆధునిక తెలుగుసాహిత్యం" అనే విషయంపై ప్రసంగిస్తూ శ్రీ కాళోజీ ఆదివారంనాడు అన్నారు. సభకు శ్రీ చుండి జగన్నాథం అధ్యక్షత వహించారు.

శ్రీ కాళోజీ ఇట్లా అన్నారు: "సాహిత్యానికి ఆధునికమూ, పురాతనమూ అనే కొలనియమాలు లేవు. సాహిత్యవిలువలు కాలాద్యవచ్ఛిన్నమైనవి. ఆ విలువలు ఏ రచనలో ఉంటే, ఆ రచన ఏ కాలానికి చెందినా దానిని ఆధునిక సాహిత్యంగానే పరిగణించాలి. విషయప్రాధాన్యం సాహిత్యానికి చాలా ముఖ్యం. దీనిని సంతరించుకోవాలంటే రచయితకు సామాజిక దృక్పథం అవసరం."

"సాహిత్యంలో విషయ ప్రాధాన్యానికి చాలా ప్రాముఖ్యంఉన్నా, దానితోపాటు శిల్పం, కల్పన, శైలీ కూడా అవసరం. ఈ మూడింటిలో ఏది ఎక్కువయినా, మరేది లోపించినా అది అసంపూర్ణరచనే అవుతుంది. కనుక సర్వాంగ సుందరమూ, సర్వవిధ పరిపుష్టమూ అయిన రచనలోని ప్రతిభ, ప్రత్యేకతలే ఆ సాహిత్యపు విలువలను సృష్టిస్తవి."

"సామాజికదృక్పథంతో తీసుకున్న వస్తువుకూ, చెప్పదలచుకున్న సందేశానికి న్యాయం కలిగిస్తూ ప్రత్యేకతను సాధించాలి. ప్రత్యేకత అనగానే ఈ లోకంసంగతి తెలకేమీ పట్టనట్టు, కేవలం ప్రత్యేకతకోసమే, తన ప్రాగల్భ్యం చూపించటంకోసమే రచన చేయడం కాదు."

"ఎవరినో అనుకరించడంవల్ల మన గొంతులను కోల్పోతామనేది నిజమే. కాని, అంతమాత్రాన మడికట్టుకు రాయాలని కాదు. విశ్వనాథ సత్యనారాయణగారు రామాయణాన్ని గురించి వారి గురువులు చెళ్ళపిళ్ళవారు విసరిన చలోక్తి మనందరికీ తెలిసిందే. విశ్వనాథవారి కృతికి "విశ్వనాథ సత్యనారాయణీయం" అని చెళ్ళపిళ్ళవారు పేరు పెట్టారట. అంటే ఆ రామాయణంలో రామ రావణులు కాక విశ్వనాథవారి ప్రత్యేకత ప్రతిబింబిస్తున్న దన్నమాట."

"తమకు తామూగా వ్రాసుకునే రచయిత రచనల్లో, సామాజిక దృక్పథం ఉండడంలేదు. వాస్తవిక సమస్యలను అర్థం చేసుకుని శైలి, కల్పన సమపాళ్ళల్లో రంగరించి సాహిత్యాన్ని తయారు చేయడం కోసం నిర్విరామ ప్రయత్నం నేడు జరుగుతున్నది. ఈ రోజున ప్రతి రంగంలోను త్వరత్వరగా మార్పులు జరుగుతున్నట్లే సాహిత్యపు విలువల నిర్దేశంలోకూడా కాలానుగుణమైన మార్పురావడం సహజం. అటువంటి మార్పును మనమే ప్రోత్సహించాలి."

విషయంకంటె శైలి ప్రధానమనీ మంచి సాహిత్యం అంటే చాలాకాలం నిలిచేది మాత్రమే కాదనీ చర్చ విషయాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ సురవరాలి అన్నారు. రచయిత ఉద్దేశాన్ని పాఠకునికి వివరించకలిగి, ఆ ఉద్దేశం ఎంత త్వరగా ఆచరణలోకి వచ్చి వ్యాప్తి చెందితే, ఆ సాహిత్యం అంత ఉత్తమమైన దవుతుందన్నారు. సత్కార్య సాధనకోసం వ్రాసే రచనలను ప్రచార సాహిత్యం అనే నెపాన న్యూనతగా చూడ నవసరం లేదన్నారు. శ్రీయుతులు సుప్రసన్న, భధర్, రాజారామ్ దాస్ మాట్లాడారు.

పెద్దేవంఫిర్కా రజక సంఘం వినతి

నులకపల్లి, జనవరి 7: రజకవృత్తి సక్రమంగా సాగేందుకు ప్రతి గ్రామంలోనూ, జనాభాను బట్టి చెరువులు ఏర్పాటు చెయ్యాలనీ, వాటిలో చేపలు పట్టుకోవటానికి రజక సంఘాలకే అనుమతించాలనీ, రజకుల నౌకరీ ఇనాములకు పట్టాలివ్వాలనీ, కోరుతూ ఇటీవల ఇక్కడ సమావేశమైన పెద్దేవంఫిర్కా రజకులు ప్రభుత్వాన్ని కోరారు.

సభకు ఆంధ్రరాష్ట్ర రజకజన సేవా సంఘ కార్యదర్శి శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

శ్రీ కె. గంగన్న, సుమారు 10 గ్రామాలనుంచి వచ్చిన సభికులందరకూ స్వాగతం చెబుతూ రజకుల సాధకబాధకాలను వివరించారు. శ్రీ చాటపర్తి రామమూర్తి రజకులందరూ ఐకమత్యంతో కృషి చేసి తమ కోరికలు తీర్చుకోవాలని సలహాచెప్పారు.

వెన్న కత్తినేరం రు 200 జరిమానా

తణుకు, జనవరి 5: మాసేపల్లి వెంకటరామారావు వెన్న కత్తిచేసినందుకు కొవ్వూరు ఫస్టుక్లాస్ మేజస్ట్రీటు రు 200 జరిమానా విధించారు.

పాలల్లో నీళ్ళు

పాలలో నీళ్ళుకలిపిన నేరానికి పాగిరాజు సుబ్బరాజుకు రు 50 జరిమానా విధించారు.

పబ్లిక్ వర్క్సు శాఖ

ఒరిస్సా ప్రభుత్వ ఎలెక్ట్రికల్ అసిస్టెంటు ఇంజనీరు శ్రీ ఎస్. పి. మిశ్రాను మచ్‌కుండ్ పంపిణీ అసిస్టెంటు ఇంజనీరుగా నియమించారు.

రాష్ట్ర వార్తలు

నండూరు

సకలార్థ సాధక సహకార పరపతి సంఘ సర్వసభ్య సమావేశం 5 వ తేదీని శ్రీ ఆంధ్రకేసరిగ్రంథాలయంలో శ్రీ వడ్లమూడి లక్ష్మీనారాయణ అధ్యక్షతను జరిగింది. సమావేశంలో ఈ క్రిందివారిని పాలకవర్గ సభ్యులుగా ఎన్నుకొనడమైనది: శ్రీయుతులు వడ్లమూడి లక్ష్మీనారాయణ— అధ్యక్షుడు. తాడేపల్లి లక్ష్మీనారాయణ — కార్యదర్శి. అన్నంరాజు శివరామకృష్ణశర్మ, తాడేపల్లి వెంకటాచలపతిశాస్త్రి, అన్నంరాజు చలపతి—పంచాయతీదారులు.

కాకినాడ

5వ తేదీని జరిగిన రోటరీక్లబ్ సమావేశంలో శ్రీ ఎ. రసముస్సేన్ నాకాపేల్పం గురించి, నాకా శిల్పానికి మత్స్యపరిశ్రమకు ఉన్న సంబంధం గురించి ప్రసంగించారు. డా॥ జోగారావు అధ్యక్షతన వహించారు.

మాచెర్ల

స్థానిక ఉన్నతపాఠశాల నిర్వాహక వర్గ సభ్యులు ఇక్కడి సిమెంటు ఫ్యాక్టరీ యజమాని శ్రీ వి. రామకృష్ణను కలుసుకుని, ఉన్నత పాఠశాల నిర్వహణకు తోడ్పడమని కోరినారు. శ్రీరామకృష్ణ పాఠశాలకు అయిదువేల రూపాయలు విరాళం ఇవ్వడానికి వాగ్దానం చేశారు.

విజయనగరం

విజయవాడ వాస్తవ్యులు శ్రీ సల్లగొండ రామచంద్రరావు విజయనగర న్యాయవాది సంఘంవారి యాజమాన్యం క్రింద మున్సిఫ్ కోర్టులో, మహారాజా వారి కళాశాలలో, అన్ని ఉన్నత పాఠశాలలలోను 84 యోగాసనములు, సూర్యనమస్కారాలు, ప్రాణాయామము, ప్రదర్శించారు.

కోరుకొండ

ఈ గ్రామంలో 5 వ తేదీని యువజన కాంగ్రెసు పునఃస్థాపన జరిగింది. ఈ క్రింద సూచించినవారిని కార్యనిర్వాహకవర్గానికి ఎన్నుకొనడమైనది: శ్రీయుతులు పి. గుర్నేశ్వరరావు-అధ్యక్షులు. వి. సూర్యయ్య-ఉపాధ్యక్షులు. కె. ఎస్. రామారావు-కార్యదర్శి. ఎ. సీహెచ్. రామానుజాచార్యులు-సహాయ కార్యదర్శి. బి. వెంకటరత్నం-కోశాధికారి.

నంద్యాల

నంద్యాల తాలూకా పింఛన్‌దారుల సమావేశం ఇక్కడి పీపుల్స్ సంఘ కార్యాలయంలో శ్రీ ఎమ్. ఎ. సత్తార్ అధ్యక్షతను జనవరి 6 వ తేదీని జరిగినది. పింఛన్‌దారుల సంఘం నిర్మించవలసిన అవశ్యకతగురించి చుమువురు ప్రసంగించారు. తాలూకా పింఛన్‌దారుల సంఘం స్థాపించడానికి సమావేశంలో నిర్ణయం జరిగినది. శ్రీ ఎమ్. ఎ. సత్తార్ అధ్యక్షులుగాను, శ్రీ సేపూరిసుబ్బయ్య కార్యదర్శిగాను, మరికొంత మంది సభ్యులుగాను కార్యనిర్వాహక వర్గానికి ఎన్నుకొన్నారు. సమావేశంలో తాలూకాలోని వివిధప్రాంతాలనుంచి వచ్చిన 100 మంది పింఛన్‌దారులు పాల్గొన్నారు.

కోడూరు

ఈ గ్రామంలో 7 వ తేదీ సోమవారం బ్రాంచి పోస్టుఆఫీసు స్థాపన జరిగినది. ఈసందర్భంలో జరిగిన సభకు శ్రీ కె. ఎల్లప్ప అధ్యక్షత వహించారు.

గంగవరం

తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురంతాలూకా గంగవరంగ్రామప్రజలు పంచాయతీబోర్డు అధ్యక్షుడు శ్రీ వట్టిమాటి పట్టాభిరామయ్య నాయకత్వం క్రింద శ్రమదానంచేసి 4 వ తేదీని నంబివారిపాలెమునకు మూడున్నర ఫర్లాంగుల మట్టిరోడ్డు నిర్మించారు.

వెంకటాపురం

ఈగ్రామంలోను, నాగాయతిప్పగ్రామంలోను తపాలాకచేరీలకు శ్రీ ఎ. సూర్యారావు ప్రారంభం జరిపారు.

మహబూబాబాద్

తాలూకా కాంగ్రెసు కార్యకర్తలు డిసెంబరు 27 న తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కంకిపాటి రమణారావు అధ్యక్షతను సమావేశమై, తాలూకాలోని రెండు నియోజకవర్గాలనుంచి కాంగ్రెసు తరఫున శాసనసభకు పోటీ చేయడానికి నియుక్తులు అయిన శ్రీ నూకల రామచంద్రారెడ్డిని శ్రీ ఎమ్. ఎస్. రాజలింగాన్ని అభినందిస్తూ తీర్మానించారు. ఎన్నికలలో ఆ ఇరువురు అభ్యర్థులను గెలిపించడానికి చేయవలసిన కృషి చేయడానికి కూడా కాంగ్రెసు కార్యకర్తలు నిశ్చయించుకున్నారు.

మధ్యప్రదేశ్ తాత్కాలిక ముఖ్యమంత్రి

భోపాల్, జనవరి 9: డా॥ కట్జూ వచ్చేవరకూ తాత్కాలికంగా శ్రీ బి. ఆర్. మండలాయ్ మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఇవాళ ప్రమాణస్వీకారం చేశారు. గవర్నరు శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య ప్రమాణం చేయించారు. తాత్కాలిక మంత్రిమండలిలో పాత మంత్రులు పదిమందీ వుంటారు. డా॥ కట్జు రెండు వారాల్లో వస్తారనుకుంటున్నారు.

శ్రీ శుక్ల పవిత్ర స్మృతిచిహ్నంగా ఇవాళే ప్రారంభమైన మధ్యప్రదేశ్ విధానసభ వాయిదాపడింది.

క్రీడారంగం

వదనపల్లిలో అ. భా. హాకీ టూర్నమెంటు

మదనపల్లి, జనవరి 9: 22 వ వార్షిక అఖిలభారత త్రిలోకేశ్వర్ హాకీ టూర్నమెంటు ఇక్కడి జనరాజదాసన్ స్టేడియమ్‌లో నిన్న ప్రారంభమైనది. ఆంధ్రప్రదేశ్, మైసూరు మద్రాసు, తిరువాన్కూరు- కొచిన్ రాష్ట్రాలకు చెందిన 26 జట్లు ఈటూర్నమెంటులో పాల్గొంటున్నది.

టూర్నమెంటు నిర్వహణ సంఘాధ్యక్షుడు శ్రీ టి. ఎస్. రఘునాథరెడ్డి టూర్నమెంటుకు ప్రారంభోత్సవం జరిపారు. కాష్ట్రగవర్నరు శ్రీ సి. ఎమ్. త్రివేది ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి హోమ్ శాఖమంత్రి శ్రీ రెజవాడ గోపాలరెడ్డి, భారతి హాకీసమాఖ్య అధ్యక్షుడు శ్రీ నావల్ హెచ్. తాతా సందేశాలు పంపారు.

నిన్న జరిగిన ఆటలలో పాకాల జూపిటర్స్ (2-1) బి. టి. కళాశాలను చిత్తూరు పోలీసుజట్టు (2-1) గూడూరు యంగ్ మెన్స్ ఎథ్లెటిక్ క్లబ్‌ను ఓడించారు.

అంతర పాఠశాలల ఆటల పోటీలు

నరసాపురం, జనవరి 6: ఇక్కడ జరిగిన పశ్చిమ గోదావరిజిల్లా కేంద్ర మండలం అంతర పాఠశాలల ఆటలు వ్యాయామక్రీడల పోటీలు నిన్న సమాప్తమైనవి. జనవరి 3-న ఈ ఆటలపోటీలకు శ్రీ ఆర్. భాస్కరరామమూర్తి ప్రారంభోత్సవం జరిపారు. నరసాపురం మండలంలోని 14 పాఠశాలలు ఈ పోటీలలో పాల్గొన్నవి.

పోటీల ఫలితాలు ఇవి: ఆటలు: ఖోఖో—గెలుపొందినవారు: నరసాపురం టైలర్ ఉన్నత పాఠశాల బ్రాంచి. రన్నర్స్: టైలర్ ఉన్నత పాఠశాల.

ఫుట్‌బాల్—గెలుపొందిన వారు: నరసాపురం పురపాలక సంఘ ఉన్నత పాఠశాల. రన్నర్సు: టేలర్ ఉన్నత పాఠశాల.

కబడ్డీ—గెలుపొందిన వారు: నరసాపురం మిషన్ ఉన్నత పాఠశాల, రన్నర్సు: పెనుగొండ జడ్. ఎస్. ఆర్. ఉన్నత పాఠశాల.

వ్యాయామ క్రీడలు: 100మీటర్లు: 1. ఎమ్. బుద్ధుడు. 2. పి. రామశెట్టి.

బ్రాడ్‌జంప్: 1. ఎమ్. బుద్ధుడు, 2. రామశెట్టి.

హైజంప్: 1. కె. మోహనరావు, 2. ఎమ్. బుద్ధుడు.

½ మైలు: 1. యం. సూర్యనారాయణ రాజు, 2. పి. రామశెట్టి.

రిలే: 1. మిషన్ ఉన్నత పాఠశాల, నరసాపురం, 2. ఎస్. సీహెచ్. వి. ఆర్. ఎమ్. ఉన్నత పాఠశాల, భీమవరం. (స్వ. వి.)

బాలికల సంక్రాంతి పోటీలు

బాపట్ల, జనవరి 7: స్త్రీహితైషిణీ మండలి యాజమాన్యంక్రింద ప్రతి ఏడాది జరిగే బాలికల సంక్రాంతి పోటీలు ఈ ఏడాది జనవరి 5, 6 తేదీలలో జరిగినవి. బాలికలకు ముగ్గులు, భాగవతము, రుక్మిణీ కళ్యాణము, గంధపజపము, వక్తృత్వము, నృత్యము, గానము, తరంగములు, అష్టపదులు, అధ్యాత్మరామాయణమున్నగువానిలో పోటీలు జరిగినవి. ఎ. ఎస్. హనుమద్దేవి, జి. భారతి, జి. మీనాకుమారి, పి. గిరిజ, టి. సరోజిని, పి. ఉమాదేవి, కె. మంగతాయారు, ఆర్. చంద్ర, వి. వెంక

కోటిలింగాల వద్ద అడ్డకట్ట నిర్మాణం

భారతసేవక సమాజం విజ్ఞప్తి

రాజమండ్రి, జనవరి 6: 1953 సంవత్సరంలో, గోదావరి ఏరదలు వచ్చినప్పుడు తేగిపోయిన కోటిలింగాల రేవు దగ్గర అడ్డకట్టను పునర్నిర్మించే కార్యక్రమాన్ని భారత సేవక సమాజానికి అప్పగించాలని ఇటీవల సమాజ సమావేశకర్త శ్రీ ఉండవల్లి శంకరకోటేశ్వరరావు హైదరాబాదులో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికీ, పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి శ్రీ ఎం. నరసింగరావుకీ విజ్ఞప్తి చేశారు.

ఈ కట్టడానికి రు 20 వేలు వ్యయ పరచాలని లోగడ ఆంధ్ర ప్రభుత్వం అంచనా వేసి, కలపు వ్యాపారస్థుల దగ్గర 2½ వేల రూపాయలు, పుర పాలక సంఘం దగ్గర 7½ వేల రూపాయలు వసూలు చేసింది.

అనకాపల్లి తాలూకా పంచాయతీ అధ్యక్షులు

అనకాపల్లి, జనవరి 6: అనకాపల్లి తాలూకా పంచాయతీ అధ్యక్షుల సభ జనవరి 5 వ తేదీని లింగమూ రిపోలులో పరవాడ పంచాయతీ అధ్యక్షులు శ్రీ పైల అప్పారావు అధ్యక్షతన జరిగింది. జిల్లా పంచాయతీసంఘ కార్యదర్శి, శ్రీ పెంటపాటి వెంకటరమణ పంచాయతీల చట్టంలోని నిబంధనలు వివరిస్తూ, పంచాయతీల బాధ్యతలనుగురించి ప్రసంగించారు. తాలూకా పంచాయతీల అధ్యక్షుల సంఘానికి తయారు చేసిన నియమావళిని సమావేశంలో ఆమోదించడమైనది.

ఈ క్రింద సూచించినవారు కార్యనిర్వాహకవర్గానికి ఎన్నికైనారు. శ్రీయుతులు పి. వెంకటరమణ అధ్యక్షులు. పైల అప్పారావు - ఉపాధ్యక్షులు. చేదుల సూర్యనుబ్రహ్మణ్యం-కార్యదర్శి. రాపేటి కృష్ణమూర్తి, కె. సత్యనారాయణ, కరణం రామాలు, కొయ్య అప్పలరాజు, కొంగ్రేగుల వెంకునాయుడు, బొడ్డు సత్యనారాయణమూర్తి-సభ్యులు.

గుంటూరు హిందూ కళాశాలలో వస్తుప్రదర్శన

గుంటూరు, జనవరి 4: హిందూ కళాశాలలో ఏర్పాటుచేసిన విజ్ఞానవస్తు ప్రదర్శనను మొన్న జిల్లా కలెక్టరు శ్రీ గ్విన్ ప్రారంభోత్సవంజరిపారు.

సభకు శ్రీ మాధవపెద్ది హనుమంతరావు అధ్యక్షతవహించారు. కళాశాల ప్రధానాధ్యాపకుడు శ్రీ వల్లభశాస్త్రుల సుబ్బారావు సభికులకు కలెక్టరుకు స్వాగతంచెప్పి ప్రదర్శనను ఏర్పాటు చేసిన విద్యార్థి, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. గత 31 సంవత్సరాల లోనూ కళాశాల సాధించిన అభివృద్ధిని సభాధ్యక్షుడు వివరించారు.

శాస్త్రవిజ్ఞానం కొన్ని సందర్భాలలో హానికరంగా పరిణమించినప్పటికీ, అన్నిరంగాలలోనూ అభివృద్ధి సాధించటానికి దానిని వినియోగించుకోవలసి ఉంటుంది. కాబట్టి ప్రజలకు ఇలాంటి ప్రదర్శనలద్వారా చాలా విషయాలు బోధపడగలవని శ్రీ గ్విన్ అన్నారు.

అనేక సంవత్సరాలు కళాశాల నిర్వహణ సంఘాధ్యక్షుడుగా పనిచేసిన కీ॥ శే॥ శ్రీ అన్నంరాజు సీతాపతిరావు చిత్రపటాన్ని శ్రీ వల్లభశాస్త్రుల సుబ్బారావు కళాశాల మందిరంలో ఆవిష్కరించారు.

శ్రీ శారు గోవిందరావు వందన సమర్పణం చేశారు.

వస్తుప్రదర్శనలో కేవలం విజ్ఞాన శాస్త్ర విషయాలను తెల్పే వస్తువులనే కాక శిల్పాలు చిత్రాలు కూడా ప్రదర్శించారు.

పశ్చిమ గోదావరి బీమా ఏజెంట్ల సభ

తణుకు, జనవరి 8: జిల్లా బీమా ఏజెంట్ల సమావేశం ఇటీవల జరిగింది. బీమా సంస్థ అవలంభిస్తున్న విధానాలను ఖండించారు. ఏకాల కాలాల ఏజెంట్లకు కమీషన్ ఇవ్వాలని, బీమా పథక నిర్వహణలో స్థానం కల్పించాలని కోరుతూ తీర్మానించారు. జిల్లా సంఘ అధ్యక్షుడుగా శ్రీ చెరుకువాడ వెంకట నరసింహం పంతులును ఎన్నుకున్నారు.

ఆనందాశ్రమంలో సేవికల శిక్షణ

కడప, జనవరి 7: మైదుకూరు సమీపంలో ఉన్న ఆనందాశ్రమంలో ఇటీవల భారతసేవక సమాజం ఆధ్వర్యాన సేవికల శిక్షణ శిబిరం నిర్వహించారు.

శిబిరానికి ప్రాంతీయ అభివృద్ధి శాఖాధికారి శ్రీ ఎం. అబుల్ రషీద్ ప్రారంభోత్సవం జరిపారు. దీనిలో 50 మంది మహిళలకు శిక్షణ లభించింది. ఆరోగ్య సూత్రాలు చేతి పరిశ్రమలు, పిల్లల సంక్షేమం, పుష్టికరమైన ఆహార విధానం మొదలైన విషయాలను వీరికి బోధించారు. జిల్లా ప్రచార శాఖోద్యోగి శ్రీ సి. రంగనాథం సమాజపు కాసపథకాల ప్రాముఖ్యాన్ని శిక్షితులకు తెల్పారు.

జిల్లా ప్రణాళికా శాఖాధికారి శ్రీ రామసింగ్ ప్రత్యేక పర్యవేక్షణలో శిబిర నిర్వహణ జరిగింది. శ్రీయుతులు వి. వి. రంగన్న, వి. వెంకటపెట్టి, శ్రీమతి వి. విశాలాక్షమ్మ ఆయనకు సహాయపడ్డారు.

పశ్చిమ గోదావరిలో అరటి పరిశోధన కేంద్రం

20 ఎకరాల భూమి కోసం రైతులకు మంత్రి విజ్ఞప్తి

పొగాకు బారన్‌లకు బొగ్గు

సరఫరా రావటంలేదని విమర్శ

గుంటూరు, జనవరి 7: "పొగాకు బారన్‌లకు కావలసిన బొగ్గు సరఫరా చేయటంలో ప్రభుత్వం ప్రతి సంవత్సరం అవకతవకల విధానం అనుసరిస్తుంది. దిగుమతులు గోలకొడితేనే తాత్కాలికంగా ఏదో కొంత సహాయం చేయటం జరుగుతోంది." అని ఆంధ్రప్రదేశ్ పొగాకు ఉత్పత్తిదారుల సంఘ కార్యదర్శి వి. సుబ్బారావు విమర్శిస్తున్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: గత సంవత్సరం బొగ్గు దొరకదని రైతులు ఆందోళన చెందినతర్వాత పార్లమెంటు సభ్యుడు శ్రీ కొత్తపల్లి రఘురామయ్య చేసిన కృషి ఫలితంగా రోజుకు 20 వాగన్ల బొగ్గు మధ్య ప్రదేశ్ నుంచి అదనంగా సరఫరా చేశారు. అటువంటి పరిస్థితులే తిరిగి ఏర్పడకుండా వుండేందుకు బొగ్గు సరఫరా డిప్యూటీ కమిషనర్, ఆంధ్ర బొగ్గు పరిశ్రమ డైరెక్టరు, బ్రోకరు అంకలసి ఒక కార్యక్రమం నిర్ణయించుకున్నారు. దాని ప్రకారం ఆగస్టు మాసం నుంచీ, ప్రతి రోజూ 24 వాగన్ల బొగ్గు, సింగరేణి నుంచీ 10 వాగన్ల బొగ్గు మధ్య ప్రదేశ్ నుంచీ సరఫరా కావాలి. కానీ ఈ నిర్ణీత కార్యక్రమం ప్రకారం పని మాత్రం జరగటంలేదు. మధ్యప్రదేశ్ నుంచి ఇంతవరకూ ఒక్క వాగన్ బొగ్గుకూడా రాలేదు. సింగరేణి నుంచి కూడా అనుకున్న ప్రకారం బొగ్గు దిగుమతి కాలేదు. డిశంబరు మాసాంతానికి సరఫరా కావలసిన 5 వేల టన్నులలో సగం మాత్రమే సరఫరా చేశారు. బొగ్గు రైతులకు ఫిబ్రవరి మాసాంతంలోగానే సరఫరా చెయ్యాలి కాబట్టి ఇక మిగిలివున్న వ్యవధిలో రోజుకు వంద వాగన్ల చొరకు సరఫరా చెయ్యాలి. ఇప్పుడు రోజుకు 20 వాగన్లు కూడా పంపలేకపోతుంటే ఇకమీదట రోజుకు వంద వాగన్లు పంపటం అధికారుల తలకు మించిన వ్యవహారం.

మద్రాసు ఎగువసభ ఉపఎన్నికలు

మద్రాసు, జనవరి 2: రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ఫలితంగా మద్రాసు ఎగువ శాసనసభకు స్థానికసంస్థల నియోజక వర్గాలందు ఏర్పడిన నాలుగు ఖాళీ స్థానాలకు ఎన్నికలు జరగటానికి యీ దిగువ తేదీలను ఎన్నిక కమిషను గెజిటులో ప్రకటించింది.

ఈ నాలుగు ఖాళీలు మద్రాసు-చెంగల్పట్టు-ఉత్తరార్కాడు; దక్షిణార్కాడు - తంజావూరు - తిరుచిరపల్లి; మధుర - రామనాథపురం - కన్యాకుమారి; సేలం - కోయంబత్తూరు నీలగిరి జిల్లాల స్థానికసంస్థల నియోజకవర్గాలలో ఏర్పడిఉన్నవి. అభ్యర్థిపత్రాలు అందజేయటానికి ఆఖరు తేదీ జనవరి 18. పరిశీలన జనవరి 21. ఉపసంహరణ గడువు జనవరి 24. ఫిబ్రవరి 24 పోలింగు - తణుకు, జనవరి 6: సమృద్ధిగా లభించే గోదావరి జిల్లాలతో యీ ప్రాంతాన్ని సస్యశ్యామలంచేసి, అరటి, చెరుకు, పసుపు, వరి, కొబ్బరి, పంటలను బాగా పండిస్తూ, ఎంతో అభివృద్ధి చేస్తున్న రైతుల కృషిని ప్రశంసిస్తూ స్థితిమంతులు గనుక 20 ఎకరాల భూమిని యివ్వగలిగితే ప్రభుత్వం ఇక్కడ అరటి తోటలకు ఒకపరిశోధనాకేంద్రం ఏర్పాటుచేసి నిపుణుల సహాయ సహకారాలను, సలహాలను రైతులకు అందజేస్తుందని మంత్రి శ్రీ తిమ్మారెడ్డి నేటి ఉదయం పురమందిరంలో పంచాయతీ స్వాగత సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

శ్రీ జవ్వాది లక్ష్మయ్య నాయుడు అధ్యక్షత వహించారు.

శ్రీ ముళ్ళపూడి తిమ్మరాజు స్వాగతమిచ్చారు. చెరుకు రైతుల తరఫున శ్రీ అజ్జరపు సుబ్బారావు వినతిపత్రం సమర్పిస్తూ జనవరి నెలలో అంబేటట్లు రైతులకు ఎరువుల కొనుగోలుకు రూ. 150 అప్పు మంజూరు చేస్తూ వుండాలని, సహకార సంఘాలలో జరిగే ఆలస్యం నివారించాలని కోరారు. పంచదార ఫ్యాక్టరీల "సెస్సు నిధి"ద్వారా లభించే ఆదాయంతో ప్రభుత్వం రహదార్లు నిర్మించాలని కోరారు.

మంత్రి సమాధానమిస్తూ త్వరలో జిల్లాలో మరికొన్ని చక్కెర ఫ్యాక్టరీలు ఏర్పాటు కాగలవని, ఇక్కడ వున్న రెండవ ఫ్యాక్టరీలో కూడా త్వరలో పని ప్రారంభం కాగలదని తెలిపారు. పంటలకు ముఖ్యమైన యీ కేంద్రంలో పంచాయతీ కోరినట్లు అరటి పంట పరిశోధనాలయం ఏర్పరచాలంటే రైతులు 20 ఎకరాల భూమి నివ్వాలని, నిపుణుల సలహా వారికి లభింపజేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందనీ అన్నారు. దీనిమీద ఆదాయం రైతులే అనుభవించవచ్చునని సూచించారు. చెరుకు రైతుల ఇబ్బందులు ప్రస్తావిస్తూ ఫిర్యాదులు రాకుండా అధికారులు తగు శ్రద్ధ తీసుకోవాల్సిందిగా కోరారు. ప్రభుత్వం రైతులకు న్యాయం కలుగజేస్తుందన్నారు. విత్తనాలు, ఎరువుల, సరఫరా సహకార సంఘాలకిచ్చే వుద్దేశం కలదని, లోపాలు సవరించి సకాలంలో సహాయం అందేటట్లు చూస్తామని అన్నారు.

చెరుకు రైతుల తరఫున శ్రీ తంగిరాల కృష్ణానందతిలక్ మరో వినతి పత్రాన్ని మంత్రికి అందజేశారు.

20 ఎకరాల భూమి ప్రసాద్ వాగ్దానం:

పరిశోధనాలయానికి 20 ఎకరాల భూమి నిస్తామని శ్రీ ప్రసాద్ వాగ్దానం చేశారు.

తరువాత మంత్రి బాలసరస్వతీ స్త్రీ సమాజం సందర్శించారు. సమాజ నిర్వహణకు కొన్ని సూచనలు చేశారు. శ్రీ అయ్యగారి వీరేశ్వరరావు వందన మర్పించారు.

హరిజన వసతి గృహాలు

మంత్రి సంజీవయ్యకు కూర్మయ్య, నాగప్పల విజ్ఞప్తి

హైదరాబాదు, జనవరి 7: హరిజన వసతి గృహాలకింద గృహాలలో నూటికి 65 హరిజనులు 25 మంది క్రైస్తవ హరిజనులు 10 మంది వెనుకబడిన జాతులకు చేటాయిస్తూ ప్రభుత్వం లోగడ చేసిన ఉత్తరవు హరిజనులకు అన్యాయముగా పరిణమించినందున దాన్ని కూర్చవలసినదిగా శ్రీ వేములకూర్మయ్య శ్రీ యస్. నాగప్ప సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యకు విన్నవించారు.

కేరళలో కొన్ని స్థానాలకు కాంగ్రెసు పోటీ చేయదు

తిరువేంద్రం, జనవరి 9: ఇతర పక్షాలతో ఎలాంటి సంబంధం పెట్టుకోకుండా, కేరళలో ఎన్నికల నిర్వహణకు కాంగ్రెసు అధిష్ఠానవర్గం రాష్ట్ర కాంగ్రెసుకు స్వాతంత్ర్యం ఇచ్చిందని తిరువాన్కూరు కొచిన్ ప్రాంతీయ సంఘాధ్యక్షుడు శ్రీ ఉద్యభాను తెలిపారు. అన్ని స్థానాలకూ కాంగ్రెసు అభ్యర్థులను నిలపాలన్న నిబంధన ఏమీ లేదనీ, కాంగ్రెసు అభ్యర్థులను నిలపడం శుభం కాదన్న చోట్ల పోటీ పెట్టక పోవచ్చునని ఆయన తెలిపారు.

హాంకాంగ్, జనవరి 9: పోలండులోను, రష్యాలోను పర్యటన పూర్తి చేసుకొని, చైనా త్రభాని శ్రీ జాఎన్‌లై హాంగ్‌కాంగ్ చేరారు.

పంటలకు న్యాయమైన ధరలు

సలహాసంఘం ఏర్పాటుపై తిమ్మారెడ్డి వివరణ

మూరుమేరు, జనవరి 7: రైతులు పండించే పసుపు, వేరుశెనగ, పొగాకు, చెరుకు, కొబ్బరి, మొదలగు వాణిజ్య పంటలకు సరియైన ధరలు నిర్ణయించేటట్లు చూడటానికి ఒక అధికార సలహాసంఘం ఏర్పాటుచేయాలని వుద్దేశిస్తున్నట్లు మంత్రి శ్రీ తిమ్మారెడ్డి నిన్న సాయంత్రం జరిగిన రైతుల సమావేశంలో చెప్పారు.

ఉదయం పెనుగొండకు వచ్చారు. పంచాయతీ తరఫున శ్రీ మూలి లక్ష్మీనారాయణ స్వాగతపత్రం సమర్పించారు. శ్రీ జవ్వాది లక్ష్మయ్య అధ్యక్షత వహించారు.

మంత్రి సమాధానమిస్తూ వచ్చే ఎన్నికలలో కాంగ్రెసునే గెలిపించాలని కోరారు. తరువాత, అంబర్ సరఫరా కేంద్రం చూశారు.

మధ్యాహ్నం మూరుమేరు ప్రభుత్వ వ్యవసాయ పరిశోధన కేంద్రం సందర్శించారు. శ్రీ శిష్టా రామచంద్రరావు స్వాగతమిచ్చారు. కూలీల స్థితిగతులను మంత్రి తెలుసుకున్నారు. వ్యవసాయ పరిశోధనా కేంద్రానికి విద్యుచ్ఛక్తి సరఫరా, మంచి మైక్రోస్కోప్ ఏర్పాటు విషయమై శ్రద్ధతీసుకుంటామని మంత్రి హామీనిచ్చారు. ఈకేంద్రం అభివృద్ధికి అనధికార సలహాసంఘం ఏర్పాటుచేస్తామని తెలిపారు.

తరువాత రైతుల సమావేశం జరిగింది. శ్రీ జవ్వాది లక్ష్మయ్య వినతిపత్రం సమర్పించారు.

మంత్రి సమాధానమిస్తూ రాజకీయాల నుంచి రైతుల దృష్టిని వ్యవసాయ రంగంవైపు మరల్చడానికి కృషిచేస్తున్న వ్యవసాయదారుల సంస్థను బలపరచాలని ఉద్బోధించారు. వాణిజ్యపంటలకు సరియైన ధరలభించేట్లు చూడటానికి అనధికార సలహాసంఘం ఏర్పాటుచేసే ఆలోచన కలదన్నారు. రైతులకు న్యాయమైనధర రావాలంటే ప్రభుత్వమే చేయగలదన్నారు. ఇక్కడ వ్యవసాయ కళాశాలకంటె యం. యస్. సి. కోర్సు, పరిశోధన, అవకాశాలు ఎక్కువ ఉన్నట్లు తోస్తోందన్నారు. వాణిజ్యపంటలకు మార్కెట్ సౌకర్యాలకై సంఘాలు, సెలకోల్పగలమని చెప్పారు.

నర్సాపురం నియోజకవర్గం నుంచి లోక్‌సభకు పోటీచేస్తున్న శ్రీ మాగంటి బాబీనీడును పరిచయంచేస్తూ వారిని బలపర్చవలసిందిగా కోరారు. కాంగ్రెసు ఎన్నికల కార్యాలయానికి ప్రారంభం చేశారు.

శ్రీ ఇందుమూరి సత్యనారాయణరాజు వందనమర్పించారు.

విశాఖజిల్లా ఆయుర్వేద మండలి

అనకాపల్లి, జనవరి 7: ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి శాఖగా ఏర్పడిన విశాఖపట్టణంజిల్లా ఆయుర్వేద మండలికి జనవరి 6వ ఇక్కడి శ్రీ కన్యకాపరమేశ్వరీ ఆలయములో ప్రారంభోత్సవం జరిగినది. ఆ సందర్భంలో జరిగిన సభకు రాష్ట్రమండలి కార్యదర్శి శ్రీ కవిరాజ్ మోహన్ అధ్యక్షతవహించారు. ఆయుర్వేద మహోపాధ్యాయ శ్రీమాన్ తి. ప. రామానుజస్వామి మండలికి ప్రారంభోత్సవం జరిపారు. శ్రీయుతులు పంతుల ఉమామహేశ్వరరావు, దార్ల పూడి రామబ్రహ్మశర్మ, వెణుతురపల్లి కామరాజు, నాగం అప్పారావు మున్నగువారు ప్రసంగించారు.

ఈ క్రింద సూచించినవారిని కార్యనిర్వాహక వర్గానికి ఎన్నుకోవడమైనది: శ్రీయుతులు పంతుల ఉమా మహేశ్వరరావు-అధ్యక్షులు. గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, వెణుతురపల్లి కామరాజు-ఉపాధ్యక్షులు, నాగం అప్పారావు-కార్యదర్శి. పొలంకి గంగాధరశాస్త్రి, సెక్కల అప్పలస్వామి, భరణిక బసవరాజు-సహాయ కార్యదర్శులు. తాలూకాలవారీగా మరికొందరిని కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా నియమించడానికి అధ్యక్షు కార్యదర్శులకు అధికారం ఇవ్వడమైనది.

జిల్లాలోని ఆయుర్వేద వైద్యులు అందరిని మండలిలో సభ్యులుగా చేర్పించడానికి తగు కృషి చేయాలని సమావేశంలో నిశ్చయించారు.

సారా నేరాలు: అరెస్టులు

రాజమండ్రి, జనవరి 8: హైదరాబాదు సి. ఐ. డి. పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ పి. ఎల్. సింగు, ధవళేశ్వరం పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు, పోలీసు సిబ్బందితో, రాజమండ్రి పట్టణం సమీపంగా నిన్న ఉదయం ఏడు డబ్బాలలో 28 గాలనుల కాపుసారా తీసుకొని పోతున్న ఇరువురిని అరెస్టుచేసి, సారా వశపరచుకున్నారు. (స్వ. వి.)

బందరులో అరెస్టులు

బందరు, జనవరి 8: బలరామునిపేటలో నిన్న పోలీసులు ఒక వ్యక్తివద్ద 2 శేర్ల పులికలు స్వాధీన పర్చుకుని అతనిని అరెస్టుచేశారు. త్రాగిన నేరానికి భోజ్జిలిపేటలో మరొకరిని అరెస్టు చేశారు. చిలకలపూడి స్టేషన్ సమీపంలో సరుకుతోటపై దాడిచేసి కల్లు స్వాధీన పర్చుకుని సలంగురిని అరెస్టు చేశారు. వీరందరిపై సబ్ మేజిస్ట్రేటు కోర్టులో నేరారోపణ చేశారు.

కాకినాడలో రోడ్డు నిర్మాణం

విద్యార్థి సైనికదళాల కృషి

కాకినాడ, జనవరి 4: జిల్లాలోని 22 ఉన్నత పాఠశాలల విద్యార్థి సైనిక దళాలు కలసి సముద్ర సమీపంలో నిర్మింపనున్న రోడ్డుకు 2 వ తేదీన పుర పాలక సంఘాధ్యక్షుడు శ్రీ దంటు భాస్కరరావు ప్రారంభోత్సవం జరిపారు.

విద్యార్థి సైనిక దళాల అధికారి కెప్టెన్ శ్రీ సి. డి. రామమూర్తి, సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ భాస్కరరావు సమాజసేవ కార్యక్రమాలలో శ్రమదానం ప్రాముఖ్యాన్ని తెల్పారు. పురపాలక సంఘ ఇంజనీరు శ్రీ కె. నరసింహారావు, విద్యార్థి సైనికులు నిర్మింపనున్న రోడ్డు పథకం వివరాలు చెప్పారు.

సుమారు 4 వందలమంది విద్యార్థి సైనికులు 11 వ తేదీ వరకూ శ్రమదానంచేసి ఈరోడ్డును నిర్మిస్తారు.

గొనభావి గ్రామంలో సర్వోదయ దినోత్సవం

రాయదుర్గం జనవరి 7: గొనభావి గ్రామంలో ఇటీవల జరిగిన సర్వోదయ దినోత్సవానికి జిల్లా కలెక్టరు శ్రీ కొండల రావు హాజరయ్యారు.

తహసీల్దార్ శ్రీ రామ కృష్ణరావు, పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పి. సామిరెడ్డి కలెక్టరుకు, ఆయన భార్యకు స్వాగతం చెప్పారు.

శ్రీ కొండలరావు గ్రామంలో ఒక గ్రంథాలయానికి ప్రారంభోత్సవం జరిపారు. భైరవాని తిప్ప ప్రాజెక్టు ఎగ్జిక్యుటివ్ ఇంజనీరు సహకారంతో గ్రామస్థులు శ్రమదానం చేసి రెండు ఫర్లాంగుల మేరరోడ్డు వేసుకున్నారు. తదుపరి కులవివక్షత లేకుండా పంక్తి భోజనం, హరిజనదేవాలయ ప్రవేశం జరిగాయి. సాయంత్రం శాసన సభ్యుడు శ్రీ ఎస్. సి. శేషాద్రి ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. శ్రీమతి కొండలరావు హుట్టాడుతూ హరిజనులు తమలో ఉన్న దురలవాట్లు పోగొట్టుకోవాలని చెప్పారు. శ్రీయుతులు వీరాస్వామినాయుడు, శేషాద్రి సర్వోదయ దిన ప్రాముఖ్యాన్ని తెల్పారు. శ్రీ హెచ్. లింగారెడ్డి పాఠ్యాత్యదేశాలలో తమకు కలిగిన అనుభవాలు వివరించారు. శ్రీజయంతి శ్రీనివాసశ్రేష్ఠి హరిజనులకు విద్య చాలా అవసరమన్నారు.

హరిజనులు కలెక్టరుకు ఒకవినతిపత్రం సమర్పించి దానిలో తమ భూములను రాజకీయ బాధితులకు అన్యాయంగా ఇవ్వటం జరిగిందని మనవి చేసుకున్నారు.

వినోద కార్యక్రమాల అనంతరం తహసీల్దార్ శ్రీ రామకృష్ణరావు వందన సమర్పణం చేశారు.

కరపలో హోటల్ పనివారి ఆందోళన

తెనాలి, జనవరి 8: కరపలో హోటల్ పని వారి వేతనాలు నెలకు అయిదు రూపాయలు హెచ్చలంకొని, 25 రూపాయల వరకు ఉన్నవి. పట్టణంలోని హోటల్ యజమానులు తమ దృక్పథం మార్చుకొని, సంవత్సరాలుగా అక్కడి హోటల్ పతివారు సాగిస్తూన్న ఆందోళన న్యాయమైనదని గుర్తించి వారి కోరికలు తీర్చవలసినదని అభ్యర్థిస్తూ, తెనాలిలోని ఆంధ్ర ప్రదేశ్ హోటల్ పనివారి సమాఖ్య ఒక ప్రకటన చేసింది. కడప పట్టణంలోని అధికారులు, ప్రముఖ అనధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకుని, హోటల్ పని వారికి జరుగుతున్న అన్యాయం నివారణ చేయాలని ఈ డా సమాఖ్య విజ్ఞప్తి చేసింది.

జగన్నాథపురం వంతెన పునర్నిర్మాణం

కాకినాడ పురపాలక సంఘం వినతి

కాకినాడ, జనవరి 5: జగన్నాథపురంలో ఉన్న వంతెనను పునర్నిర్మించాలని కోరుతూ ఇటీవల పురపాలక సంఘ సభ్యులు శ్రీ నారాయణస్వామి అధ్యక్షతన సమావేశమై ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

వార్డురోడ్డు నుంచి జనహారవీధి వరకూ రు. 20 వేల వ్యయంతో తారు రోడ్డును నిర్మించాలనీ, రు. 250 అంతకు మించని అంచనాలుగల పథకాలను పురపాలక సంఘాధ్యక్షుడు స్వయంగా తన సొంత బాధ్యతపై మంజూరు చేయవచ్చునని సభ్యులు తీర్మానించారు.

సత్తెనపల్లి తాలూకా గ్రామోద్యోగ సంఘం

సత్తెనపల్లి, జనవరి 7: సత్తెనపల్లి తాలూకా గ్రామోద్యోగుల సంఘం వారికి సమావేశం నిన్న ఇక్కడి హైందవోన్నత పాఠశాలలో శ్రీ మునగపాటి తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. గ్రామోద్యోగుల వేతనాలు, భత్యాలు పెంచాలని, గ్రామోద్యోగులకు కొన్ని సౌకర్యాలు కల్పిస్తూ ప్రభుత్వం ఇటీవల జారీచేసిన ఉత్తర్వులను వెంటనే అమలు పరచాలని కోరుతూ సమావేశంలో తీర్మానించడమైనది.

శ్రీ జంపని రామానుజయ్య అధ్యక్షులుగాను, శ్రీ సత్తెనపల్లి రోశయ్య కార్యదర్శిగాను, శ్రీ కూరపాటి వెంకటసుబ్బారావు సహాయ కార్యదర్శిగాను, మరి కొంతమంది కార్యనిర్వాహకవర్గ సభ్యులుగాను ఎన్నికైనారు. (స్వ. వి.)

నెల్లూరు, జనవరి 6: నెల్లూరుజిల్లా కలెక్టరు ప్రజారోగ్య చట్టం 76 వ నిబంధన క్రింద కోవూరు, నెల్లూరు తాలూకాలలో కలరా వ్యాపించే ప్రమాదం ఉన్నదని ప్రకటించారు. ఈ ప్రకటన రీత్యా ఆ తాలూకాలలోనివారు నిర్బంధంగా కలరా ఇంజక్షన్లు తీసుకొనవలసి ఉన్నది. ఇతర ప్రాంతాలనుంచి అక్కడికి పోయేవారు కూడా కలరా ఇంజక్షన్లు తీసుకొని ఆ సర్టిఫికెట్లతో అక్కడికి పోవలసి ఉన్నది.

ఆంధ్ర ఎం. బి. బి. ఎస్ మొదటి సంవత్సరం పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జనవరి 8: 1956 డిసెంబరు, 57 జనవరి నెలల్లో జరిగిన ఎం. బి. బి. ఎస్. మొదటి సంవత్సరం పరీక్షలలో యీ దిగువ రిజిష్టరు నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

పార్టు I కెమిస్ట్రీ

1 2 3 6 9 10 12 టు 19 22 25 29 30 32 టు 35 39 టు 43 46 49 53 56 58 60 టు 63 66 68 69 టు 71 73 టు 77 79 82 టు 87 89 90 96 96 99100టు 102 104 106 107టు189 191 టు 196 197 199 202 టు 205 211 టు 216 218 219 221 227 231 234 టు 236 243 244 246 248 249 251 254 255 257 టు 259 264 టు 270 272 273 276 278 279 281 282 287 టు 289 291 టు 294 296 టు 301 303 టు 309.

ఈ దిగువ నెంబర్లుగల విద్యార్థుల ఫలితాలు తరువాత ప్రకటింపబడును.

4 7 8 20 21.23 24 28 31 36 37 38 44 47 50 55 57 64 67 72 80 81 88 91 92 96 97 99 109 206 207 210 224 టు 226 .228.232 238 239 2562 77 280 288 295.

ఆంధ్రవిశేషాంశాలు: మెసర్సు. పి. ఆర్. ప్రేడ్ ఏజెన్సీస్, విజయవాడ

'అనాసిన్'
నొప్పిని జయించుటకు
నాలుగు మందుల కూడిక
1. క్వినైన్ సల్ఫేట్ 2. ఏనాసిటిన
3. కఫిన్ 4. అనిటిల్ సాలిసిలేట్ విసిడ్
'అనాసిన్'— గొప్ప బాధనివారిణి—పైత్యవికారాలు, అర్థరాత్రి నాలుగుమందులను గలిగియున్నది, అని పరమాణువుల్ఖర్చుకము లందు తీయుక్త పరచను. జలుబు, తలనొప్పులు, ఆటంకము, జ్వరము, చంకనొప్పులు, కండ నొప్పులుమండి ప్రాణిగా, మరణకరమైన శీఘ్రమరణమును గలిగియున్నను. బాధానివారణకు 'అనాసిన్' కంటె అతిసేవనముగా వినియోగపడుటకు మరేదీ లేదు. 'పేటెంటుపత్రి' 'అనాసిన్' కంటె అతిసరళమైనట్టిది మరేదీ లేదు! ప్రాణకరమైన కాసుడు! 'అనాసిన్' పైత్యాని కొదరయోగము పంటకు, అది గుండెలకు పూనిగాని శరీరపు పైభాగములాని కలిగించదు. 'అనాసిన్' ఇతరత్ర జనుల కు దానివారక్షణ ఎందుకనగా ప్రతిపాదన్ను 'అనాసిన్'ను గైకొనగలరు, కప్పొకటి రు 2 అణాలు మాత్రమే.
నాలుగు మందుల సూత్రమైన 'అనాసిన్' వాడుడు
WILL NOT UPSET THE STOMACH
DOES NOT HARM THE HEART
ANACIN
TABLETS
MORNEY MANNERS & COMPANY PRIVATE LIMITED
MAGNET HOUSE, BOUCALL ROAD, BOMBAY
WHITEHALL PHARMACAL COMPANY NEW YORK U.S.A.

కో-ఆప్టెక్స్ గుడ్డలు
అందానికి ఆదాయ
మీరు కొనవి అందం అదా కో ఆప్ టెక్స్ వస్త్రాలను మీరు కొన్నప్పుడు
చీరలు . ధోవతులు . చొక్కాలు
. షర్టింగ్‌లు . బోళీలు . మఫ్లరులు
కన్నుచెదిరే రంగులు మాన్పత్తైన డిజైనులు
సొగసైన పేత ఐదవ్వ మాత్రమేగాక అదా కూడా

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖి సం॥ పుష్య శు॥ దశమి 1957 సం॥ జనవరి 11 శుక్రవారం
శు॥ దశమి 24-55 భర 22-28 వర్జ్యం 7-52 ల 9-29 కు.
శు॥ ఏకాదశి జనవరి 12 శనివారం
శు॥ ఏకాదశి 28-47 కృత్తిక 21-47 వర్జ్యం 10-5 ల 11-39 కు.

ఆంధ్రపత్రిక

ఒడలే యది యొవరించిన
భరవర యుత్రియము తన మనంబున కగు దా
నాదులను నదిపేయుటకిని
వలాయణము పరమధర్మ పథములెల్లన్
(మహాభారతము)

శ్రీ దుర్ముఖి సం॥ పుష్య శు॥ దశమి
శుక్రవారం

సర్ ఆంథొని ఈడెన్ రాజీనామా

పశ్చిమఆసియాలో బ్రిటిష్ ప్రభుత్వం అనుసరించిన విధానాలు పూర్తిగా విఫలమైనప్పుడు ప్రధానమంత్రి పదవికి రాజీనామా యివ్వడంకంటే సర్ ఆంథొని ఈడెన్ చేయకల్గింది లేదు. ఇజ్రేల్, ఫ్రాన్సులతో చేరి ఈజిప్టుపై యుద్ధాన్ని ప్రారంభించడం గురించి కన్సర్వేటివ్ పక్షంలోనే అభిప్రాయ భేదాలున్నవి. బ్రిటిష్ ప్రజలు కూడా ఈ విధానాన్ని హర్షింపలేదు. ఈ పరిస్థితులలో బ్రిటిష్ ప్రభుత్వం రాజీనామా ఇవ్వక తప్పదు. కామన్సుసభను రద్దుచేసి ఎన్నికలను జరిపించడం ప్రభుత్వ కర్తవ్యం. అయితే సర్ ఈడెన్ తన రాజీనామాతో కన్సర్వేటివ్ ప్రభుత్వాన్ని మరికొంతకాలం అధికారంలో వుంచకలిగారు. సర్ హెరాల్డ్ బ్రిటిష్ ప్రజలు తన సేవలను హర్షిస్తున్నారని విశ్వసించిందుంటే ప్రధానమంత్రి పదవికి రాజీనామా యివ్వక, కామన్సుసభను రద్దుచేసి తిరిగి ఎన్నికలు జరపమని బ్రిటిష్ రాణికి సలహా యిచ్చివుండేవారు. ప్రస్తుత రాజీనామాకు అనారోగ్యమే కారణమైనా, ఆ అనారోగ్యానికి ఈజిప్టుతో యుద్ధమే కారణం. ప్రజాస్వామిక రాజ్యాల్లో యిట్టి సంఘటనలు సహజమే.

కార్మికపక్షం ప్రధానమంత్రి రాజీనామాతో తృప్తి చెందలేదు. పార్లమెంటును రద్దుచేసి వెంటనే ఎన్నికలు జరపాలని కార్మికపక్ష నాయకుడు శ్రీ గెయిట్‌స్కెల్ కోరుతున్నారు. సర్ ఈడెన్ స్థానే ప్రధాన మంత్రి పదవిని స్వీకరించే శ్రీ బట్లర్ ఈ విషయమై ప్రభుత్వ విధానాన్ని వెల్లడింపవలసి వుంటుంది. పశ్చిమాసియా వ్యవహారాల్లోనేగాక, ప్రపంచ సమస్యలన్నింటివిషయంలోనూ బ్రిటిష్ ప్రభుత్వం కొత్త విధానాలను అనుసరింపవలసివున్నది. సర్ ఈడెన్ ప్రధాన మంత్రిగా వున్నంతకాలం అది సాధ్యంగాదు. ద్వితీయ ప్రపంచ సంగ్రామానికి పూర్వం నెవిల్లే చాంబర్లిన్ మంత్రివర్గంలో విదేశాంగశాఖా కార్యదర్శిగా వుండి, ప్రధానమంత్రి విధానాలను అంగీకరింపలేక రాజీనామా యిచ్చిన ఈడెన్‌కు యీ విషయం తెలుసును. తన ప్రధాన మంత్రి పదవికంటే తనపక్ష భవిష్యత్తును ప్రధానంగా భావించి సర్ ఈడెన్ ప్రధాన మంత్రి పదవికి రాజీనామా ఇచ్చారు. ఇంతటితో వారు బ్రిటిష్ రాజకీయాలనుంచి పైదొలగినట్లేనని భావించడానికి వీలు లేదు. సూయజ్ కాల్వ విషయంలో ఏమాత్రం దూరదృష్టి లేకుండా, కేవలం ఉద్రేకంతో ప్రవర్తించినా సర్ ఈడెన్ దక్షత, సామర్థ్యం, ప్రతిభగల రాజకీయవేత్త అని ఇండో - చైనా సమస్యా పరిష్కారం సందర్భంలో స్పష్టమైనది. తాను నమ్మినవాటికొరకు ఎంతటి త్యాగాన్నయినా చేయగల నిజాయితీపరుడని ఇప్పుడేగాక 1938-వ సంవత్సరంలో నూ స్పష్టమైనది. శ్రీ వి. కె. కృష్ణ మీనన్ అన్నట్లు సర్ ఆంథొని ఈడెన్ ప్రస్తుత నిష్క్రమణ తాత్కాలికమైనదే కావచ్చును. విశ్రాంతికొరకు వారు కొంత కాలం రాజకీయాలనుంచి పూర్తిగా విరమింపవచ్చును. కాని వైదేశిక వ్యవహారాల్లో వారికి వున్న అనుభవం—1935-వ సంవత్సరంలో మొదటిసారిగా వారు సర్ సామ్యుయల్ హోరు స్థానే విదేశాంగశాఖా కార్యదర్శి అయినారు—బ్రిటిష్ ప్రభుత్వానికి ప్రస్తుత పరిస్థితులలో అత్యంతావశ్యకము. ప్రస్తుత విషమపరిస్థితులు తొలగిపోయిన తరువాత, క్లిష్టసమస్యలు పరిష్కారమైనతరువాత కన్సర్వేటివ్ పక్ష నాయకత్వాన్ని, వైదేశిక వ్యవహారాలపై ఆధిపత్యాన్ని వారు స్వీకరించే అవకాశం లేకపోలేదు.

ఈడెన్ రాజీనామా

(1 పేజి 8వ కాలం తరువాయి)

మంత్రి శ్రీ ఆర్. ఏ. బట్లర్, మంత్రిమండలిలో చర్చ సందర్భంలో తీవ్రంగా ప్రతిఘటించారని, లండన్‌లో అనేకులు విషయజ్ఞులు అన్నారు. అయితే శ్రీ బట్లర్ బహిరంగ ప్రకటనలలోనూ, కామన్సులో ప్రసంగాలలోనూ, సైనికచర్యలను సమర్థించారు.

శ్రీ ఈడెన్ అనారోగ్యంవల్ల జమైకా వెళ్లినతరవాతనే, బ్రిటిష్ ప్రభుత్వం, సమితి తీర్మానాలప్రకారం ఈజిప్టునుంచి సైన్యాలు ఉపసంహరించాలని నిర్ణయించి, ప్రకటించింది.

ఇండో-చీనాలో యుద్ధం తీవ్రంగా చెలరేగిన సమయంలో, ఆ యుద్ధంలో విషమావస్థలో పడిన ఫ్రెంచి బలాలను రక్షించడానికి అమెరికా నౌకా వైమానికబలాలు జోక్యం చేసుకునే ప్రమాదం ఆసన్నమైనప్పుడు, జెనీవాలో ఇండో-చీనా శాంతి సమావేశం జరపడానికి రష్యా భారతదేశాల తోపాటు బ్రిటన్ కూడా తీవ్రకృషి చేసింది. జెనీవా సమావేశానికి రష్యాప్రతినిధి శ్రీ మాలటోవ్, శ్రీ ఈడెన్ అధ్యక్షతి వహించారు. అప్పుడు శాంతిసంధి కుదిర్చిన ఖ్యాతి రష్యా భారత ప్రతినిధులతో పాటు శ్రీ ఈడెన్‌కుకూడా దక్కింది.

హఠాత్పరిణామం

శ్రీ ఈడెన్ తమ రాజీనామా ను హఠాత్తుగా ఇవాళ సాయంకాలం అసాధారణ మంత్రి మండలి సమావేశంలో తెలియచేశారట. అక్కడికక్కడే మంత్రులకు విడోర్కులు చెప్పి, బ్రిటిష్ రాణి ఎలిజబెత్ వద్దకు వెళ్ళి రాజీనామాను అందచేశారు.

శ్రీ ఈడెన్ రాణితో 40 నిమిషాల సేపు మాట్లాడారు.

కాండ్రింగ్ హాంలో ఉన్న బ్రిటిష్ రాణి అనుకోకుండా ఇవాళ మధ్యాహ్నం బకింగ్‌హాం భవనానికి రావడం, నిన్నటి కాండ్రింగ్ హాంలో రాణితో మాట్లాడి ఇవాళ ఉదయం లండన్ తిరిగి వచ్చిన శ్రీ ఈడెన్ ఇవాళే మళ్లీ రాణిని బకింగ్‌హాం భవనంలో కలుసుకోడంతో రాజకీయ పరిణామాల సమాచారం లండన్‌లో వ్యాపించాయి. రాణితో శ్రీ ఈడెన్ మాట్లాడిన వెంటనే రాజీనామా అధికార రీత్యా ప్రకటితమయింది.

భారతదేశానికి పరమ మిత్రుడు

న్యూయార్కు, జనవరి 9: ఇండో-చీనా యుద్ధం (1954 లో) ప్రపంచ యుద్ధంగా పరిణమించకుండా నిరారింపడంలో శ్రీ ఈడెన్ చేసిన కృషిని ప్రశంసిస్తూ భారతజేశానికి వారు పరమమిత్రులని, భారతమంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ అన్నారు.

అనారోగ్య కారణంగా శ్రీ ఈడెన్ పదవి నిరమించవలసి వచ్చినందుకు శ్రీ మీనన్ విచారం ప్రకటించారు. బ్రిటన్ భారతజేశాల మధ్య మైత్రి సహకారాలు పెంపొందించడానికి శ్రీ ఈడెన్ ఎంతో కృషిచేశారన్నారు.

శ్రీ ఈడెన్ నిజంగానే ఎంతో అలసిపోయారనీ, వారు రాజీనామా ఇవ్వడంలో ఆశ్చర్యం లేదనీ శ్రెంచి ప్రధానమంత్రి శ్రీ పినే అన్నారు.

అంగుళమైనా సరే ఆంధ్ర భూమి వదలం

ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ప్రకటన

ఈ నెలాఖరున హైదరాబాదులో పటాస్కర్‌తో సంప్రదింపులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 10: "కోస్తానుంచి కావేరి వరకూ దక్షిణ సరిహద్దులో ఆంధ్రులకు చెందిన ప్రతి అంగుళం భూమికోసమూ నేము పోరాడుతాము. హోసూరు సమస్యను చర్చించముఅని అన్నమాట సరికాదు. ఈ నెలాఖరులోగా శ్రీ పటాస్కర్ ఇక్కడికి రాగలరనీ, తరువాత మదరాసులో సమష్టి సంప్రదింపులు జరుగగలవనీ అనుకుంటున్నాం." అని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవాళ పత్రికల ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డి ఇంకా ఇట్లా అన్నారు: "ఇందోర్‌లో శ్రీ పటాస్కర్‌తో ఈ విషయమై కొంత ప్రస్తావించాను. మాతో సంప్రదింపులు జరపడానికి ఈ నెలాఖరుకు ఇక్కడికి వస్తానని ఆయన చెప్పారు. మాతో సంప్రదించిన తరువాత సమష్టి సమావేశానికి పది పదిహేను రోజులు పట్టవచ్చు. తిరుత్తిని, హోసూరు మొదలైన ప్రాంతాలన్నింటికోసమూ,-కోస్తానుంచి కావేరి వరకూ ఆంధ్రులకు చెందిన ప్రతి అంగుళం భూమినిగాడా మా హక్కులను నిలబెట్టుకోటానికి యత్నిస్తాం."

మంత్రివర్గ విస్తరణ

"మంత్రివర్గ విస్తరణ వ్యవహారంలో ఖరారు నిర్ణయం ఇంకా జరగలేదు. నిర్ణయం జరిగిన వెంటనే పత్రికల ద్వారా ప్రజలందరికీ ముందు తెలియచేస్తాం."

శ్రీ వెంకటయ్య పేరును కొన్ని పత్రికలు ప్రకటించనవని కొందరు సూచించగా దానిని గురించి ముఖ్యమంత్రి వ్యాఖ్యానించలేదు. ఖరారు నిర్ణయం జరిగిన వెంటనే తప్పకుండా తెలియచేస్తామన్నారు.

గోదావరి రిజర్వాయరు

గోదావరి జర్వాయరు వ్యవహారంలో చెప్పదగిన విశేషమేమైనా ఉన్నదా అని అడుగగా "ఆ ప్రాంతానికి నేను ఒకసారివెళ్ళి చూచిరావలసి ఉన్నది. చూస్తాను." అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

దక్షిణప్రాంత మండలి

దక్షిణప్రాంత రాష్ట్రాలమండలిసమావేశం ఈ నెల 17 న మాత్రం జరుగుతుందని తాము అనుకోడంలేదని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. ఇంకా ఇట్లా వివరించారు:

"ఈ మండలి సమావేశం ఈ నెలాఖరులోగా జరుగుతుందని నేను అనుకోడంలేదు. మదరాసు విశ్వవిద్యాలయం శత వార్షికోత్సవాల్లో పాల్గొనేందుకు, ఆ ప్రభుత్వ ఆహ్వానంపై నెలాఖరుకు నేను మదరాసు వెళ్తున్నాను. మండలసంఘం వ్యవహారం కొని, సరిహద్దు సమస్యలపై సమాలోచనలుకొని అప్పుడు జరిగితే నాకు ఆక్షేపణేమీ లేదు."

ఎన్నికలలో కమ్యూనిస్టు జంకు

లోక్‌సభకూ, రాష్ట్ర శాసనసభకూ ఆంధ్ర ప్రదేశ్‌లో జరుగనున్న ఎన్నికలలో కాంగ్రెసుకు అఖండవిజయం కలుగుతుందని నమ్ముతున్నాను. అయితే అతినమ్మకం పనికిరాదని నా మిత్రులకు చెబుతున్నాను. రాయలసీమలో ఇంతవరకూ ఒక్క శ్రీ నాగిరెడ్డిపేరు తప్ప ఇప్పుడు లోక్‌సభ సభ్యులున్న నియోజకవర్గాలలో ప్రస్తుతం సభ్యులనైనా తమ అభ్యర్థులుగా కమ్యూనిస్టులు ప్రకటించలేదు. అంటే ఈసారి ఎన్నికలలో గెలవడం సులభంకాదని వారు గ్రహించారన్న మాట."

"వ్యక్తులు ఎంతమంచివారైనా, చెడ్డపార్టీలో సభ్యులుగా ఉన్నందువల్ల వారి మంచితనం కూడా రాణించదు. భారత ప్రధాని శ్రీ నెహ్రూను చూచి అన్ని నియోజకవర్గాలలోనూ కాంగ్రెసు అభ్యర్థులను వోటర్లు గెలిపించగలరు.

పంత్, ఢేబర్‌ల ప్రచారం

తెలంగాణాలో పర్యటనకు శ్రీ నెహ్రూ రాలేకపోవచ్చు. హైదరాబాదుకు ఒక్కరోజువస్తే తెలంగాణాలో సర్యటించినట్టు కాదు. ఎన్నికల ప్రచారంకోసం పండిత పంత్ ఇక్కడికి వస్తామన్నారు. వచ్చేనెల 6 వ తేదీన శ్రీ ఢేబర్ వారోరుకు వస్తారు. ఆంధ్రలో ఒకరోజు, తెలంగాణాలో రెండురోజులూ అక్కడినుంచి శ్రీ ఢేబర్ పర్యటిస్తారు."

కర్నూలు అభ్యర్థి తేలలేదు

"లోక్‌సభకు కర్నూలు నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థి ఎవరనే విషయమై నేనింకా ఏమీ నిర్ణయించలేదు. ఇతర ప్రాంతాలవారిని ఆ నియోజకవర్గంలో అభ్యర్థులుగా నిర్ణయించాలంటే అక్కడి ప్రజల సహకారం అవసరం.

ఈ విషయమై నిర్ణయం జరిగిన తరువాతే నేబుతాను."

గుణగణాలను చూచాం

"గుణగణాలను పరిశీలించి మంచి వారిని లోక్‌సభకు అభ్యర్థులుగా నిర్ణయించాం. విశాఖపట్టణంలో డాక్టరు మల్లవరపు కృష్ణారావుగారిని అభ్యర్థిగా నిర్ణయించాం. సోషలిస్టుపార్టీ అభ్యర్థిగా శ్రీ పి. వి. జి రాజు ఆ నియోజకవర్గంలో పోటీ చేస్తారని అంటున్నారు. విజయనగరం రాజులు పూర్వం కళలనూ, విద్యలనూ పోషించి ప్రజల అభిమానాన్ని పొందారు. అయితే ఇప్పుడు వారి కుటుంబం అంటే ప్రజలకుగల విశ్వాసముంతా తమ పార్టీపట్ల ప్రజలకుగల భక్తి అని రాజాగారు చెప్పుకుంటున్నారు. దేశానికి కాంగ్రెసు చేసిన సేవను దృష్టిలో పెట్టుకుని ఆ నియోజకవర్గంలోని కాంగ్రెసు అభ్యర్థిని ప్రజలు గెలిపిస్తారని ఆశిస్తున్నాను."

అచ్చమాంబ అభ్యర్థిత్వం

"శ్రీ నాగిరెడ్డి రష్యా గురించి మాట్లాడితే వారితో పోటీ చేసే శ్రీ పైడి లక్ష్మయ్య రష్యా వెళ్ళి చూచి వచ్చారు. డాక్టరు అచ్చమాంబ అభ్యర్థిత్వాన్ని గురించి కొందరు ప్రశ్నించారు. సిద్ధాంత రీత్యా కమ్యూనిస్టుపార్టీతో ఆమెకు అభిప్రాయ భేదాలు వచ్చి ఆమె ఆ పార్టీనుంచి విడిపోయింది. కేవలం ఎన్నికల ముందు కాంగ్రెసులో చేరిన వ్యక్తి కాదామె. అభిప్రాయాలను మార్చుకుని కాంగ్రెసంటే విశ్వాసం ప్రకటించింది, కనుక ఆమెను అభ్యర్థిగా నిర్ణయించినందుకు ఎవరికీ ఎటువంటి అభ్యంతరమూ వుండనవసరం లేదు. ఆమె కంటే కొన్నిసంవత్సరాలు ముందుగా కాంగ్రెసులో చేరిన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడు అయినప్పుడు ఆమెకు లోక్‌సభ అభ్యర్థిత్వం ఇవ్వడంలో అభ్యంతరమేమీ నాకు కనిపించడంలేదు."

"ప్రజాపార్టీని ప్రత్యేక పార్టీగా స్థాపించాం కనుక ఎన్నికలలో వారు పోటీ చేయవచ్చు. అయితే కాంగ్రెసుతో వారికి ఇంతకాలంగా వుంటూవచ్చిన సంబంధాలను తెగతెంపులు చేసుకోవద్దని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎన్నికలలో గెలవటం కోసంఅని అసహ్యమైన ఒడంబడికలను ఎవరితోనూ కాంగ్రెసు చేసుకోజాలదు. ప్రయోజనకరమైన ప్రతిపక్షాన్ని నేను సర్వదా అభిలషిస్తాను. వ్యక్తిగత విమర్శలు ఎంతమాత్రం పనికిరావు. ఎన్నికల ప్రచారం హుందాగా జరిపించవలసిందిగా మా సహచరులందరికీ విజ్ఞప్తి చేశాము."

తాలూకాలు మొత్తం దానంగా లభించాలి

కార్యకర్తలకు భావే విజ్ఞప్తి

మధురై, జనవరి 9: భూదాన యజ్ఞానికి, కార్యకర్తలు అత్యధిక జవసత్త్వాలతో కృషి చేయాలనీ, తాలూకాలోగల యావత్తు భూమి సమాజానికి దానంగా లభించేటట్లు వీరు కష్టించాలనీ ఆచార్య వినోబాభావే కోరారు.

జిల్లా భూదాన కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, యీ ఉద్యమపూర్వగమనంలో తాలూకా దానం, ఒక విప్లవాత్మక చర్య అనీ, విద్యుత్తు వలె, యిదీ వాతావరణాన్ని శీఘ్రంగా శక్తివంతం చేయగలదని ఆచార్య భావే చెప్పారు.

ఇజ్రేల్ ఖాళీచెయ్యని శినాయ్, గాజా

సమితి చర్చించాలని ఆసియా ఫ్రికా నిర్ణయం

న్యూయార్కు, జనవరి 9: గాజా ప్రాంతంనుంచీ, శినాయ్ ద్వీపకల్పంలో కొంత ప్రాంతంనుంచీ ఇజ్రేల్ తన సైన్యాన్ని ఉపసంహరించనందువల్ల, ఈ సమస్యను చర్చించడానికి ఐక్యరాజ్య సమితి ప్రత్యేక సమావేశం జరిపించాలని, ఆసియా ఆఫ్రికా రాజ్యవర్గం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

ఈ సమస్యపై ఒకతీర్మానం లేయూరు చెయ్యడానికి భారతదేశం, పాకిస్తాన్, జోర్డాన్, లైబీరియా, ఇండోనీషియా అమ్మకానికి ఇదివిధంగా అంచనా ప్రతినిధులతో ఒక సంఘాన్ని నియమించారు.

సమితి సమావేశం ఎప్పుడు జరపాలని అడగాలో ఇంకా నిర్ణయం కాలేదు. ఈ రాజ్యవర్గం మాత్రం తిరిగి ఈవారంలోనే సమావేశమౌతుంది.

వీరు ప్రతిపాదించదల్చిన తీర్మానంలో, ఈజిప్టునుంచి శత్రుసేనల ఉపసంహరణకు, సమితి తగు చర్యలు తీసుకోవాలని సూచిస్తారని తెలుస్తున్నది.

సూయజ్ కుడ్యకిటాన భారత సేన

కైరో, జనవరి 9: సమితి సైన్యానికి చెందిన భారత సైనికదళం, సూయజ్ కేవుకు 132 మైళ్ళు దక్షిణాన ఒక చోటుకి చేరిందనీ, డేనిష్, నార్వీజియన్ దళాలు సూయజ్ కాలువకు తూర్పున 137 మైళ్ల దూరం వెళ్ళాయనీ, సమితి సైనిక కార్యాలయం ప్రకటించింది.

హామర్షెల్డ్‌తో బ్రిటిష్ ఫ్రెంచి మంత్రుల చర్చలు

న్యూయార్కు, జనవరి 9: సూయజ్ కాలువ సమస్యపై ఈజిప్టుతో, ఏ పద్ధతిలో రాయబారాలు జరపాలి, అనే విషయమై, బ్రిటిష్ విదేశాంగ ఉపమంత్రి కమాండర్ ఆలన్ నోబుల్, ఫ్రెంచి విదేశాంగమంత్రి శ్రీ క్రిస్టియన్ పినే ఇవాళ సమితి కార్యదర్శి శ్రీ హామర్షెల్డ్‌తో చర్చించారు.

పశ్చిమాసియాకు అమెరికా సహాయం

కుట్రలు నిరోధించే రాజ్యాలకే

వాషింగ్టన్, జనవరి 8: ఐసెన్‌హోవర్ పథకం ప్రకారం ఇవ్వదల్చిన ఆర్థిక సహాయం, ఆయుధ సామగ్రి సహాయం కూడా స్వాతంత్ర్యాన్ని నిలుపుకోడానికీ, కుట్రలను నిరోధించడానికీ దృఢసంకల్పంతో ఉన్నట్లు రుజువు పరుచుకునే రాజ్యాలకే ఇస్తారని అమెరికా విదేశాంగశాఖ అధికారులు వివరించారు.

అయితే పశ్చిమాసియాలో రాజ్యాల మధ్య ఆయుధబల నిర్మాణంలో పోటీ జరక్కుండా మాత్రం అమెరికా జాగ్రత్త వహిస్తుందిట.

అమెరికా ఈ కొత్త పథకం ప్రకారం ఆయుధసామగ్రి సహాయం ఇస్తుందీ అంటే వాస్తవానికి పశ్చిమాసియాకు అమెరికా నుంచి వెళ్ళే సామగ్రి మొత్తం పెద్దగా పెరిగిపోతుందనుకోకూడదని ఈ అధికారులు చెప్తున్నారు.

ఉచితంగా ఆయుధాలు

అమెరికా ఉద్దేశం ఒక్కటే-మొత్తం ఈ ప్రాంతానికి అంతటికీ కలిపి, పైనుంచి సంభవించగల దురాక్రమణను నిరోధించగల బలం చేకూర్చడం ఈ పద్ధతి ప్రకారం అమెరికా పశ్చిమాసియా రాజ్యాలకు ఆయుధ సామగ్రిని ఉచితంగా ఇచ్చివేస్తుంది.

ఇంతవరకూ పాకిస్తాన్, ఇరాన్, ఇరాక్, టర్కీలకుమాత్రమే అమెరికా ఉచితంగా ఆయుధ సామగ్రి పంపుతోంది.

ఇజ్రేల్, లెబనాన్, హాషీ అరేబియా రాజ్యాలు అమెరికా నుంచి ఆయుధ సామగ్రిని కొనుక్కుంటున్నాయి.

ఇకపైన ఈ రాజ్యాలకు, మిగిలిన రాజ్యాలకు కూడా ఉచితంగానే ఈ ఆయుధ సామగ్రిని అమెరికావద్దనుంచి తెచ్చుకునే అవకాశం ఇస్తారు-అయితే ఇందుకు ఒక షరతు ఉంటుంది. ఇలా ఉచితంగా ఆయుధాలు తీసుకోదల్చిన రాజ్యాలు, తమ స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకోడానికీ, తమ దేశాలలో కుట్రలను నిరోధించడానికీ, దృఢసంకల్పంతో ఉన్నట్లు రుజువు చేసుకోవాలి.

వీనిలో ఏ రాజ్యానికి ఎంత సామగ్రిని అమెరికా ఇస్తుంది? అది ఆ రాజ్యాలు అడిగే మొత్తాలనుబట్టీ, ఏ రాజ్యం రక్షణకు ఎంత బలం అవసరం ఉంటుందో ఆ అంచనానుబట్టీ నిర్ణయిస్తారు.

ఇజ్రేల్ అరబ్బు రాజ్యాల మధ్య కక్షలు సాధించుకోడానికి ఇస్తున్న ఆయుధ సామగ్రి దుర్వినియోగం కాకుండా చూడ్డానికి, అమెరికా ఇంతవరకూ ఏ రాజ్యానికి ఎంత సామగ్రిని అమ్మాలో సరిమరులు విధిస్తూ వచ్చింది.

ఇంక కొత్తపథకంప్రకారం, రష్యా వల్ల ఏ రాజ్యానికి ఎంత ముప్పు ఉంటుందో అంచనావేసి, ఆప్రకారం అయితేఇజ్రేల్‌కీ అరబ్బురాజ్యాలకీ మధ్య బలాబలాలు సమానంగా ఉండే విధంగా ఇంతకాలం జాగ్రత్తపడుతున్నట్లే, ఈ కొత్త అంచనాల నిర్ణయంలో కూడా అమెరికా జాగ్రత్త పడుతుంది.

బ్రిటిష్ వలసవాదం కంటె ప్రమాదకరం

కైరో, జనవరి 9: అమెరికా ఇప్పుడు తలపెట్టిన కొత్త పథకం, పూర్వపు బ్రిటిష్ వలసపరిపాలనకంటె దారుణం, ప్రమాదకరం అని "అల్ జమూరియా" పత్రిక విమర్శించింది.

ఐసెన్‌హోవర్ పథకానికి ఒక్కటే అర్థం కనపడుతోందని యీ పత్రిక వ్రాసింది. అది—అమెరికా డాలర్లకు అరబ్బురాజ్యాలు స్వాతంత్ర్యాన్ని అమ్ముకోవాలి. నిన్న మొన్న బ్రిటన్, ఫ్రాన్సులు నేపిన చర్యలను ఖండించి, ఇప్పుడు అమెరికా అవేచర్యలు తలపెట్టబోంది. బ్రిటన్, ఫ్రాన్సులు ఇంతవరకూ చలాయిస్తున్న పెత్తనం ఇప్పుడు చలాయించా లనుకుంటోంది తప్ప, ఈ పథకానికి వేరేకారణం కనబడదు.

యూరప్‌లో పెట్రోల్ కొరత

పారిస్, జనవరి 8: ఇప్పటికే యూరప్‌కి అవసరమైన పెట్రోల్ మొత్తంలో అసలు సరుకు 75% కి తక్కువగా ఉందనీ, ఇంక ఆర్థికవ్యవస్థ యీ కొరతకు ఆగలేదనీ, యూరప్ ఆర్థిక సమాకూరింపస్థ ప్రకటించింది.

(ఈ సంస్థలో 17 పశ్చిమ యూరప్ రాజ్యాలున్నాయి.)

టెక్సాస్ (అమెరికా) లో పెట్రోల్ ఉత్పత్తికి నిర్ణయమైన గరిష్ఠ ప్రమాణాన్ని పెంచి, యూరప్‌కు సరఫరా పెంచితే కాని పరిస్థితులకు యూరప్ తట్టుకోడం కష్టం అంటూ ఈ సంస్థ అమెరికాకు విజ్ఞప్తిచేసింది.

ఇటలీ బ్రిటన్ చర్చలు

లండన్, జనవరి 9: జనవరి 16 నుంచి బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ రోమ్ వెళ్ళి ఇటలీ విదేశాంగ మంత్రితో నూయజ్ రవాణా సమస్య, పశ్చిమాసియా పరిస్థితి, అట్లాంటిక్ రాజ్యాలమధ్య రాజకీయ ఆర్థిక సహకారం, అణుశక్తి సమష్టి సంస్థ, పశ్చిమ యూరోపియన్ పార్లమెంటు నిర్మాణ సూచన మొదలైనవి మూడు రోజులు చర్చిస్తారు.

బ్రిటన్, ఫ్రాన్స్, ఇటలీ, పశ్చిమ జర్మనీ, బెల్జియం, హాలండ్, లక్జెంబర్గ్‌లు కలిసి పశ్చిమ యూరోపియన్ పార్లమెంటును నిర్మించాలని ఇటీవల ఇటలీ విదేశాంగ మంత్రి సూచించారు.

జోర్డాన్‌కు చాలినంత ఆయుధ సామగ్రి ఉంది

అమ్మాన్, జనవరి 9: జోర్డాన్‌పై ఎవరైనా దురాక్రమణకు దిగితే, ప్రతిఘటించడానికి చాలినంత ఆయుధ సామగ్రి ఇప్పుడు జోర్డాన్ సైన్యానికి ఉన్నదని జోర్డాన్ రాజు హుస్సేన్ సైనిక పత్రికలో ఒక వ్యాసంలో తెలిపారు.

కిందటి యేడాదిలో అట్లాంటిక్ తీరం మొదలు పర్షియాసింధుశాఖ వరకూ అరబ్బు రాజ్యాల ప్రజలలో ఐక్యజాతీయ భావం స్థిరపడిందని రాజు హుస్సేన్ అన్నారు. ఏ ఒక రాజ్యంపైనైనా ఇతరు లెవరైనా యుద్ధానికి వస్తే, ఇంకవారు అరబ్బు రాజ్యాలన్నిటితోను యుద్ధం చెయ్యవలసిందే అన్నారు.

ఊపిరితిత్తులలో క్షయరోగం

వైద్య విధానాలను గూర్చి చర్చ

న్యూఢిల్లీ, జనవరి 9: ఊపిరితిత్తులలో తుయకు వైద్యం చెయ్యడం ఎట్లాగో, ఏమిటో, నేడు అంతర్జాతీయ తుయ వైద్య సదస్సులో చర్చించారు.

ఇటువంటి తుయకు, తుయచికిత్సాలయంలో వైద్యం చెయ్యాలా? ఆస్పత్రులలో చెయ్యాలా? ఈ మొదలైన సమస్యలు నేడు చర్చకు వచ్చాయి. ఈసభకు వచ్చిన చాలామంది వైద్యులు ఇప్పటికు వచ్చిన నుంగులు, ఔషధాలు, మొదలైన వాటిని పురస్కరించుకొని మామూలు ఆస్పత్రులలో గూడా ఈ రకమైన తుయకు, వైద్యం చెయవచ్చునని అన్నారు. అయితే కొన్ని జాగ్రత్తలు అవసరం న్నారు.

దక్షిణాఫ్రికాలో దేశద్రోహనేర విచారణ

హిట్లర్ తంతును పోలిన కుట్రలా ఉందని విమర్శ

ప్రజలపై లాఠీప్రయోగం; కాల్పులు

జోహాన్స్‌బర్గ్, జనవరి 9: దక్షిణాఫ్రికా ప్రభుత్వం 156 మందిపై తెచ్చిన దేశద్రోహ నేరంపై, ప్రాథమిక విచారణ తిరిగి ప్రారంభమైనప్పుడు, ఇవాళ ముద్దాయిల తరఫు న్యాయవాది శ్రీ వి. సి. బెరాంగ్, ఈ విచారణ జర్మనీలో పార్లమెంటు భవనానికి నిప్పుఅంటించ ప్రారంభించిన రాజకీయవ్యూహంలాగా, పూర్వ శతాబ్దాలలో క్రైస్తవ మతాధికారుల నిరంకుశ విచారణలా ఉన్నదని విమర్శించారు.

జర్మనీలో హిట్లర్ అధికారం చేజిక్కించుకోడానికి, నాజీలచేతనే పార్లమెంటు భవనానికి నిప్పుపెట్టించి, కమ్యూనిస్టులపై నేరంమోపి, కమ్యూనిస్టులను వందలు వేలాదిగా వేటాడించా డని కొందరి సిద్ధాంతం.

[పూర్వశతాబ్దాలలో క్రైస్తవ మత సిద్ధాంతాలలో మూఢవిశ్వాసాలను కూడా నమ్మనివారిని, మంత్రతంత్రాలని అనుమానించినవారిని, మతాధికారులు తమ రాజకీయప్రాబల్య సంరక్షణకోసం బహిరంగ విచారణలు జరిపించి కొరతలు వేయించేవారు. స్తంభాలకు కట్టి బ్రతికి ఉండగా చితిపేర్చి దహనం చేయించేవారు.]

వివిధ జాతులకూ చెందినవారిపైనా, ఒక ముద్రణాలయానికి చెందినవారిపైన మొత్తం 156 మందిపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం దేశద్రోహ నేరం మోపింది.

ఇవాళ ప్రాథమిక విచారణగమనించడానికి న్యాయస్థానం వద్ద చేరిన దాదాపు 5 వేలమంది ప్రజలను హద్దుల్లో ఉంచడానికి 500మంది సాయుధ పోలీసులను కాపుదల పెట్టారు.

లాఠీప్రయోగం: తుపాకి కాల్పులు

న్యాయస్థానం వద్ద చేరిన జనంలో కల్లోలం బయలుదేరిన ఫలితంగా పోలీసులు లాఠీ ప్రయోగం జరిపి, ఒకతడవ తుపాకులు కాల్చారు. తొమ్మిదిమంది స్త్రీలనూ, ఏడుగురు పురుషులనూ పోలీసులు అరెస్టుచేసినిర్బంధంలోఉంచారు. వీరిలో ఇద్దరు ఆఫ్రికన్లు ఉన్నారు. వీరి వద్ద న్యాయస్థానం వద్దకు రావడానికి అనుమతి పత్రాలు లేనందువల్ల అరెస్టు చేశారు.

ఇద్దరు ఫొటోగ్రాఫర్లు అరెస్టయినారు. ఇద్దరిలో ఒకరుఆఫ్రికన్, ఒకరు యూరోపియన్.

న్యాయస్థానం వద్ద చేరిన అనేక మంది స్త్రీలు పోలీసులను చూసి హేళనపూర్వకంగా కేకలుపెట్టి, ఆఫ్రికా జాతీయ కాంగ్రెసు చిహ్నం నూచిస్తూ చేతి బొటనవ్రేళ్ళు చూపారు. పోలీస్ వీరిని రోడ్డు వెంట గెంటుకొంటూ వెడుతున్న సమయంలో ఒక ఆఫ్రికన్ ఫొటోగ్రాఫర్ ఫొటో తియ్యడానికి ప్రయత్నించాడు. పోలీసు సార్జెంటు వచ్చి అతణ్ణిపట్టుకుని ఫొటో తియ్యకుండా నివారించడానికి ప్రయత్నించాడు. వెంటనే యూరోపియన్ ఫొటోగ్రాఫర్ ఆఫ్రికన్ ఫొటోగ్రాఫర్‌ని విడిపించడానికి ప్రయత్నించాడు పోలీసులు ఫొటోగ్రాఫర్లు ఇద్దరినీ

తెలంగాణాలో 60 శాసనసభ స్థానాలకు 8 లోక్‌సభ స్థానాలకు పి. డి. ఎఫ్ పోటీ

49 మంది అభ్యర్థుల పేర్ల ప్రకటన

ఆంధ్రలో 12 లోక్‌సభ స్థానాలకు కమ్యూనిస్టు పార్టీ పోటీ

హైదరాబాదు, జనవరి 9: తెలంగాణానుంచి రాష్ట్ర శాసన సభకుగల మొత్తం 105 స్థానాలకుగాను యిప్పటికి 49 స్థానాలకు తన అభ్యర్థులను ప్రజాసంఘటన (పి. డి. ఎఫ్.) కేంద్ర కార్యవర్గం నిర్ణయించింది. మరి 11 స్థానాలకు నిర్ణయించవలసిన అభ్యర్థుల పేర్లు పరిశీలనలో ఉన్నవి. తెలంగాణాలోని ఎనిమిది లోక్‌సభ స్థానాలకు ప్రజాసంఘటన పోటీ చేస్తుంది. ఆంధ్రలో లోక్‌సభ స్థానాలకు మాత్రం తన పార్టీ తరపుననే పోటీచెయ్యాలని కమ్యూనిస్టుపార్టీ నిశ్చయించింది.

తెలంగాణాలోని శాసనసభనియోజక వర్గాలూ, లోక్ సభ నియోజక వర్గాల నుంచి తమపక్షం అభ్యర్థులుగా పోటీ చేసే వారి పేర్లను ప్రజాసంఘటన కేంద్ర కార్యవర్గం ప్రకటించింది.

కమ్యూనిస్టులు, పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టీ, స్వతంత్రులు ప్రజా సంఘటనలలో ఉన్న సంగతి పాఠకులకు తెలిసినదే. పత్రికల ప్రతినిధుల సమావేశంలో తమ అభ్యర్థుల జాబితా వివరాలను కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీయుతులు చంద్రరాజేశ్వరరావు, మక్తుంకుమ్ మోహిద్దిన్ గారలు నేడు ప్రకటించారు. శ్రీ అక్తార్ హసాన్ తదితర ప్రజా సంఘటన నాయకులు కూడా సమావేశానికి హాజరైనారు.

తెలంగాణాలోని ఎనిమిది పార్లమెంటు నియోజకవర్గాల కు ప్రజాసంఘటన అభ్యర్థులు (పి.డి.ఎఫ్) పోటీ చేస్తారు.

ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ రాజేశ్వరరావు ఇట్లా చెప్పారు: "పోటీ చేయవద్దని ప్రజా సంఘటన నిర్ణయించిన నియోజకవర్గాల విషయమై ఇతర పార్టీలతో ముఖ్యంగా ప్రజాసోషలిస్టు పార్టీతో ప్రజాసంఘటన సంప్రదింపులు జరుపుతున్నది. వారి వారి నియోజక వర్గాలలో అభివృద్ధి నిరోధకులు కాని కాంగ్రెసేతర అభ్యర్థులను ప్రజాసంఘటన బలపరుస్తుంది."

38 మంది కమ్యూనిస్టులు

"రాష్ట్ర శాసనసభ నియోజక వర్గాలకు ప్రజాసంఘటన నిర్ణయించిన 49 మంది అభ్యర్థులలో 38 మంది కమ్యూనిస్టులు; ఇద్దరు డెమొక్రటిక్ పీపుల్స్ పక్షం సభ్యులు; ఎనిమిదిమంది ప్రజా సంఘటనకు చెందిన స్వతంత్రులు. తమకు చెందని ఒక స్వతంత్ర అభ్యర్థిని బలపరచాలని కూడా ప్రజాసంఘటన కేంద్ర కార్యవర్గం నిర్ణయించింది. ఈయన పేరు శ్రీ నరేంద్రదత్తు. మెదక్ జిల్లాలోని జహీరాబాదు నియోజకవర్గంనుంచి రాష్ట్ర శాసనసభకు ఈయన పోటీ చేస్తారు.

పోతే పరిశీలనలో ఉన్న పదకొండు అభ్యర్థుల పేర్లలో హైదరాబాదు నగరంలోని మలక్‌పేట నియోజకవర్గం నుంచి పోటీచేయనున్న డెమొక్రటిక్ పీపుల్స్‌పక్షం అభ్యర్థి ఒకరు. పోతే మిగతా పదిమంది ప్రజాసంఘటన వ్యక్తిగతసభ్యులు.

ఇప్పటి 12 మందికి అవకాశం

ప్రస్తుత శాసనసభలో ప్రజాసంఘటన సభ్యులు 34 మంది ఉన్నారు. వీరిలో 12 మందికి వచ్చే ఎన్నికలలో కూడా పోటీకి అవకాశం ఇచ్చారు.

ప్రస్తుత పార్లమెంటుసభ్యుడు శ్రీ రావి నారాయణరెడ్డి తమ స్వగ్రామ నియోజకవర్గం భువనగిరినుంచి రాష్ట్ర శాసనసభకు పోటీచేస్తారు.

పోతే తెలంగాణా పార్లమెంటు నియోజకవర్గాలకు ప్రజా సంఘటన నిర్ణయించిన ఎనిమిదిమంది అభ్యర్థులలో ఆరుగురు ప్రస్తుతం పార్లమెంటుసభ్యులు. వీరిలో ఇద్దరు తప్ప మిగతావారందరూ కమ్యూనిస్టుపార్టీ సభ్యులు.

శ్రీయుతులు మక్తుమ్ మొహిద్దీన్, రావి నారాయణరెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి, రాజబహదూర్ గౌడ్, ఖురీద్ హుస్సేన్, అక్తార్ హుస్సేన్, సుధాకర్ రాజపక్సేనా, డి. ఎస్. దేశముఖ్, కె. ఎల్. నరసింహారావుగార్లతో ఎన్నికల సంఘాన్ని ప్రజాసంఘటన కేంద్ర కార్యవర్గం ఏర్పాటు చేసింది.

ఇంకా పరిశీలనలో ఉన్న నియోజకవర్గాలలో ఇతర పక్షాలు, వ్యక్తులలో సంప్రదిస్తున్న నియోజకవర్గాల అభ్యర్థులను ఎన్నికలసంఘం నిర్ణయిస్తుంది.

49 మంది అభ్యర్థుల పేర్లు

పోతే ఇప్పుడు తుదినిర్ణయం జరిగిన అభ్యర్థుల వివరాలివి:

హైదరాబాదునగరం: శాసనసభ: 1. పత్తిరి ఘట్టి-శ్రీ అక్తార్ హుస్సేన్ 2. యాఖుత్‌పురా-శ్రీ ఖురీద్ హుస్సేన్ 3. బహదూర్‌పేట - పరిశీలనలో ఉన్నది.

హైదరాబాదుజిల్లా: 4. ఇబ్రహీంపట్టణం-శ్రీ హనుమంతరెడ్డి. 5. మహాబాదు, వికారాబాదు నియోజకవర్గాలు పరిశీలనలో ఉన్నవి.

అదిలాబాదుజిల్లా: 6. అదిలాబాదు-బెల్లంపల్లి బోలిన్వార్, 7. ఆసిఫాబాదు-(సాధారణ) శ్రీ రామకృష్ణశాస్త్రి, 8. ఆసిఫాబాదు గిరిజనులస్థానం-శ్రీ కాశీరావు పటేల్.

కరీంనగరంజిల్లా: 9. శిర్పిళ్ళ-సాధారణ-శ్రీ అమృతాలాల్, 10. శిర్పిళ్ళ-ప్రత్యేక నియోజకవర్గం-శ్రీ నరిసియ్య. 11. సుల్తానాబాదు సాధారణ శ్రీ మురళీధరరావు, 12. సుల్తానాబాదు-ప్రత్యేకనియోజకవర్గం శ్రీ స్వామి, 13. కరీంనగరం-డాక్టరు సి. హెచ్. వెంకటరామారావు, 14. మెదరం-శ్రీ జి. లక్ష్మీరెడ్డి, 15. మెట్పల్లి-శ్రీ ఆనందరావు, 16. జగిత్యాల-శ్రీ రాజంగుప్త, 17. ఇందుర్తి-శ్రీ చొక్కారావు, 18. చొప్పదండి-శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు.

వరంగల్లుజిల్లా: 19. చిల్లంచర్ల-శ్రీ కె. గోపాలరావు, 20. నోర్నకల్లు-శ్రీ టి. సత్యనారాయణ, 21. ములుగు-శ్రీ యస్. రాజేశ్వరరావు 22. పరకాల-సాధారణ-శ్రీ ప్రకాశ్ రెడ్డి, 23. పరకాల-ప్రత్యేక నియోజకవర్గం పరిశీలనలో వున్నది.

24. జనగాన-సాధారణ-శ్రీ జి. గోపాలరెడ్డి. 25. జనగాన - ప్రత్యేక నియోజకవర్గం పరిశీలనలో వున్నది. 26. చిన్నూరు-శ్రీ యస్. వి. కె. ప్రసాదు, 27. నరసంపేట-శ్రీ ఎ. వెంకటేశ్వరరావు, 28. ధర్మసాగరం-శ్రీ సదాశివరావు.

ఖమ్మంజిల్లా: 29. మధిర-శ్రీ యస్. గిరి ప్రసాదు, 30. పాల్వంచ-శ్రీ పి. సత్యనారాయణ, 31. వెంసూరు శ్రీ వి. నాగేశ్వరరావు, 32. ఖమ్మం-సాధారణ-శ్రీ కె. కిష్టయ్య 33. ఖమ్మం-ప్రత్యేక నియోజకవర్గం-శ్రీ ఎస్. పెద్దన్న. 34. ఇల్లెందు-సాధారణ-శ్రీ కె. నరసింహారావు, 35. ఇల్లెందు ప్రత్యేక నియోజకవర్గం పరిశీలనలో వున్నది.

నల్లగొండజిల్లా: 36. ఆలేరు-శ్రీమతి ఎ. కమలాదేవి, 37. భువనగిరి-శ్రీ రావి నారాయణరెడ్డి, 38. రామన్నపేట-శ్రీ కె. రామచంద్రారెడ్డి, 39. చిన్నకొండూరు-శ్రీ కె. వెంకట్రామారావు, 40. హుజూర్‌నగరం-శ్రీ డి. నరసయ్య 41. దేవరకొండ-సాధారణ-శ్రీ పర్వతి రెడ్డి, 42. దేవరకొండ ప్రత్యేక నియోజకవర్గం పరిశీలనలో వున్నది.

43. మిరియాలగూడెం: పరిశీలనలో ఉన్నది. 44. నల్లగొండ: శ్రీ ఎల్. వెంకటరెడ్డి, 45. నకిరకల్లు: శ్రీధర్మభిక్షం. 46. సూర్యాపేట: సాధారణ: శ్రీ బి. నరసింహారెడ్డి, 47. సూర్యాపేట ప్రత్యేక నియోజకవర్గం: శ్రీ యు. మల్లూర్.

మహబూబ్‌నగరం జిల్లా: 48. కొల్లాపురం: శ్రీ కె. గోపాలరావు, 49. అలంపురం: పరిశీలనలో ఉన్నది. 50. నగర్ కర్నూలు: పరిశీలనలో ఉన్నది. 51. కలవకుర్తి: పరిశీలనలో ఉన్నది. 52. కొడంగల్లు: శ్రీ విఠల్ రావు పవార్.

మెదక్ జిల్లా: 53. మెదక్: శ్రీ కేవల్ కిషన్, 54. సిద్దిపేట: శ్రీ గురవారెడ్డి, 54. దొమ్మాట: తరువాత ప్రకటిస్తారు. 55. నర్సాపూర్: శ్రీ నికిల్ రెడ్డి, 56. గజ్వేలి: సాధారణ: శ్రీ ఎ. రామానంద్రారెడ్డి. 57. గజ్వేలి: ప్రత్యేక నియోజకవర్గం: శ్రీ బదం వీరాస్వామి. 58. జహీరాబాదు: ఈ నియోజకవర్గంనుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్న శ్రీ నరేంద్రదత్తును ప్రజాసంఘటన (పి. డి. ఎఫ్) బలపరుస్తుంది.

నిజామాబాదు జిల్లా 59. కామారెడ్డి-సాధారణ-శ్రీ గోపాల రెడ్డి. 60. కామారెడ్డి ప్రత్యేక నియోజకవర్గం అభ్యర్థి పేరును తరువాత ప్రకటిస్తారు.

పార్లమెంటు నియోజకవర్గాలు:

1. మెదక్—శ్రీ మక్తుమ్ మొహిద్దీన్.
2. కరీంనగరం—సాధారణ-శ్రీసిద్దం యాదగిరిరెడ్డి.
3. కరీంనగరం—ప్రత్యేక నియోజకవర్గం - అభ్యర్థి పేరు తరువాత ప్రకటిస్తారు.
4. నల్లగొండ—సాధారణ - శ్రీ డి. వెంకటేశ్వరరావు.
5. నల్లగొండ—ప్రత్యేక నియోజకవర్గం - శ్రీ ఎస్. అచ్చాలు.
6. వరంగల్లు—శ్రీ పి. రాఘవరావు.
7. మానుకోట—శ్రీ ఎస్. రామనాథం.
8. ఖమ్మం—అభ్యర్థి పేరు తరువాత ప్రకటిస్తారు.

ఆంధ్రప్రాంతంలో లోక్‌సభ కంకపోటీ

లోక్ సభకు ఆంధ్రలోని 12 నియోజకవర్గాలకు కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులుపోటీ చేస్తారు. లోక్ సభకు ఆంధ్రప్రదేశ్ లో మొత్తం కమ్యూనిస్టుపార్టీ 18 నియోజక వర్గాలనుంచి మాత్రమే పోటీచేస్తున్నా మిగతా నియోజకవర్గాలలో కొన్నింటిలో ఇతర అభ్యర్థులను బలపరుస్తామని శ్రీ రాజేశ్వరరావు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ నుంచి లోక్ సభకు మొత్తం 48 గురు అభ్యర్థులు ఎన్నికకావలసి ఉన్నది.

తెలంగాణా ప్రాంత సభ్యులు శాసన సభలో ప్రస్తుతం మొత్తం 101 మంది ఉన్నారు. వీరిలో ప్రజాసంఘటన సభ్యులు 34 మంది కమ్యూనిస్టులయితే నేం, ప్రజా సంఘటన సభ్యులైతేనేం లోక్ సభలో మొత్తం 16 గురు ఉన్నారు. లోక్ సభకు కమ్యూనిస్టు, ప్రజా సంఘటన అభ్యర్థులు పోటీ చేస్తున్న నియోజకవర్గాలివి: కాకినాడ, విజయవాడ, గుడివాడ, బందరు, నర్సాపురం, గుంటూరు, ఒంగోలు, తెనాలి, మార్కాపురం, అనంతపురం, మెదక్, కరీంనగరం, నల్లగొండ, వరంగల్లు, ఖమ్మం, మహబూబ్‌నగరం.

అనంతపురంనుంచి నాగిరెడ్డి

శ్రీ తరిమెల నాగిరెడ్డి అనంతపురం నియోజక వర్గంనుంచి పార్లమెంటుకు పోటీ చేస్తారు.

కిందటిసారి ఎన్నికలప్పుడు ప్రజా సంఘటన (పి. డి. ఎఫ్.)లో అయిదు వామపక్షాలున్నవి. మరి ఈసారి కమ్యూనిస్టుపార్టీ, డెమొక్రటిక్ పీపుల్స్‌పార్టీ, మరి కొంతమంది వ్యక్తులు మాత్రమే సంఘటనలో ఉన్నారు.

కె. జి. శివస్వామి మృతి

సహకారోద్యమ ప్రముఖులు

న్యూఢిల్లీ, జనవరి 9: సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసైటీ మాజీ సభ్యుడు సహకారోద్యమ ప్రముఖుడు అయిన శ్రీ కె. జి. శివస్వామి, గుండెజబ్బుతో మరణించారు. వీరి వయస్సు 64.

వీరికి భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

శ్రీ శివస్వామి తిరునల్వేలిజిల్లా వాస్తవ్యులు. లోటల పెంపకం అభివృద్ధిపై ప్రభుత్వం నియమించిన విచారణ సంఘంలో వీరు సభ్యులుగా పని చేశారు. వీరు సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసైటీలోను, సోషలిస్టుపార్టీలోను, కొంతకాలం సభ్యులుగా ఉండి పిమ్మట రాజీనామా చేశారు.

ఉత్తరాదిన ఎముకలను కొరికే చలి

న్యూఢిల్లీ, జనవరి 9: ఉత్తర ప్రదేశ్, జైపూర్, పంజాబ్ లోని చాలా ప్రాంతాల్లో ఎముకలను కొరికివేసే టంతగా, శీతం ప్రకోపించినట్లు వార్తలు వచ్చాయి. అనేక ప్రదేశాల్లో అడపా తడపా జల్లులతో పాటు, మంచు కూడా కురుస్తున్నది.

పంజాబ్‌లో కొన్ని చోట్ల ఉష్ణగతి సున్నాడిగ్రీకి గూడా దిగి పోయింది.

ఈ పరిస్థితి మూలంగా, జమ్మూ, శ్రీనగర్‌ల మధ్య విమాన రాకపోకలకు అవరోధం కలిగింది.

ఇవాళ ముస్సూరీలో సంభవించిన ఒక అడుగు మంచు పడింది.

ఏలూరులో మార్కెట్‌కు శంకుస్థాపన

ఏలూరు, జనవరి 6: రామచంద్రరావు పేటలో నిర్మాణంకానున్న "శ్రీ పాట్టి శ్రీరాములు పురపాలక మార్కెట్టు"కు జిల్లాకలెక్టరీ శ్రీ ఎం.ఆర్.పాయ్ నిన్న శంకుస్థాపన చేశారు. పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ దామరాజు వెంకట్రావు స్వాగతమిచ్చారు. కలెక్టరు సహాయ పడకారాలవల్లనే ఈ మార్కెట్టు స్థలం లభించడం జరిగిందన్నారు.

భూ సంస్కరణలకు శాసన సభ్యుల వత్తిడి

అవసరమని రెవెన్యూ మంత్రి సలహా

పాలకొల్లు, జనవరి 6: భూ సంస్కరణలకు ప్రభుత్వం సిద్ధంగానే వున్నదని అయితే ప్రజలు తమ శాసనసభ్యుల ద్వారా వత్తిడి చేస్తే గాని పనులు త్వరగా కావని, రెవెన్యూమంత్రి శ్రీ రంగారెడ్డి నేడు నర్సాపురం తాలూకా కాంగ్రెసు సేవకుల సమావేశంలో చెప్పారు. శ్రీ అడ్డేపల్లి సత్యనారాయణమూర్తి అగ్నిహుత వహించారు.

శ్రీ నండూరి రామారావు మాట్లాడుతూ అభిప్రాయభేదాలు విస్మరించి కాంగ్రెసు అభ్యర్థిని వచ్చే లోక్ సభ ఎన్నికలలో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యానికి ధరలు నిర్ణయించి అరుపులూ పెట్టాలని, చక్కెర ఫ్యాక్టరీ వాటాలు గుప్పలుగుప్పలు పనులు చేయడానికి అవసరమయితే యీనెల 15 నుంచి మరో 2 నెలల వ్యవధి నివ్వాలనీ కోరారు.

పట్టణ ప్రజల అల్లరి

శ్రీ అల్లూరి బాపినీడు ప్రసంగిస్తూ పల్లెప్రాంతాలలోని జనాభాలో నూటికి 80 వంతులుగా వున్న రైతు లెవరూ ధాన్యం ధరలు పెరుగుతున్నాయని గాని, చౌకదుకాణాలు కావాలని గాని అనడం లేదన్నారు. ఒక్క పట్టణాలలోనే ప్రజలు కమ్యూనిస్టులవలె, అల్లరి చేస్తున్నారని అన్నారు.

అధ్యక్షుడు మాట్లాడుతూ ధాన్యం గ్రామాలలోనే నిల్వచేస్తున్నందున, ధరలు పెరుగుతున్నాయని ప్రభుత్వమే ధర నిర్ణయించి కొనుగోలు చేసి అందరకు అందుబాటులో వుంచాలని చెప్పారు.

మంత్రి స్వాగత పలానికి సమాధానమిస్తూ ఆహార ధాన్యాల దరలు అందుబాటులో వుంచే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. భూ సంస్కరణలకు తాము సిద్ధమేనని అయితే శాసన సభ్యుల ద్వారా వత్తిడి అవసరమని అన్నారు. ఆంధ్రప్రాంత శాసన సభ్యులు సహకరించితే వెంటనే చర్యలు తీసుకోగలమని తెలిపారు.

సాయంత్రం పురపాలక సన్మానం జరిగింది. శ్రీ అడ్డేపల్లి సత్యనారాయణమూర్తి అగ్నిహుత వహించారు. శ్రీ చోడిశెట్టి సూర్యారావు స్వాగత పత్రం చదివారు. శ్రీ బోళ్ళ వెంకటసుబ్బారావు ప్రసంగిస్తూ టోలుగేటు పన్నుకు అనుమతిస్తే రు 75 వేల ఆదాయం పురపాలకులకు రాగలదని రెవిన్యూశాఖ స్థలాలు, చెరువులు, మొదలైనవాటి విషయంలో పురపాలక సంఘాలకు అధికారాన్నిస్తే వాటిని బాగుచేయించడానికి కృషి చేయవచ్చని చెప్పారు.

మంత్రి ప్రసంగిస్తూ ఆంధ్ర తెలంగాణా చట్టాల సమన్వయ కృషి జరుగుతోందన్నారు. టోలుగేటు పన్ను, రెవిన్యూ చెరువులు, విషయమై ఆలోచిస్తామన్నారు.

కౌలుదార్ల చట్ట నిబంధనలు

ఏలూరు, జనవరి 7: రెవిన్యూ మంత్రికి జిల్లా వ్యవసాయ కూలీ సంఘం తరపున శ్రీ కొండ్రు సుబ్బారావు, శ్రీ నేతల పోతరాజు, నేడు వినతి పత్రం సమర్పిస్తూ కౌలుదారుల చట్ట నిబంధనలను త్వరలో రూపొందించి రెవిన్యూ అధికారులకు పంపాలని, లేకపోతే భూ స్వాముల అక్రమచర్యలు మితిమీరగలవని తెలిపారు.

త్వరలో పంపిస్తామని మంత్రి హామీ నిచ్చారు.

యం. డి. డిగ్రీ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జనవరి 8: నవంబరులో ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించిన యం. డి. డిగ్రీపరీక్షలో దిగువసంఖ్యలు గల అభ్యర్థులు వుత్తీర్ణులైనారు.

బ్రాంచి 1: 763 మాత్రమే.

బ్రాంచి 2: 770 771.

769 772 సంఖ్యలుగల అభ్యర్థులఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

బ్రాంచి 2 (బి)- ఎవరూ లేరు. 773 అభ్యర్థి ఫలితం తరువాత ప్రకటిస్తారు.

రు. లక్ష 80 వేల దొంగబంగారం

కోయంబత్తూరు, జనవరి 9: కాలికట్ నుంచి కోయంబత్తూరుకు, చాటుగా లక్షా ఎనభై వేల రూపాయల విలువ గల బంగారపు కడ్డీలను తీసుకువచ్చిన గోపి అనే ఒక వ్యక్తిని ఇక్కడ ఒక హోటల్లో అధికారులు అరెస్టుచేసి, బంగారం స్వాధీనపరుచుకున్నారు.

కొల్లూరులో స్త్రీహత్య ముగ్గురి అరెస్టు

తెనాలి, జనవరి 7: ఇటీవల కొల్లూరు గ్రామంలో నాగభూషణమ్మ అను 18 సంవత్సరాల వయస్సుగల స్త్రీని ఎవరో హత్యచేసి బావిలో పడవేసినట్లు తెలిసింది. ఈ సందర్భంలో ముగురిని పోలీసులు అరెస్టుచేశారు. దర్యాప్తు సాగుతోంది.

భారతదేశంలోని అమెరికా రాయబారి

వాషింగ్టన్, జనవరి 9. భారతదేశానికి అమెరికా రాయబారిగా నియమితులైన శ్రీ బంకర్ ఈ నెల 20న న్యూఢిల్లీకి బయలుదేరుతున్నారు.

న్యూయార్కులో బయలుదేరి ఈయన నేపాల్సు చేరుకొని అక్కడినుంచి రోము, రోమునుంచి, ఢిల్లీ చేరుకుంటారు. ఫిబ్రవరి 4 నాటికి ఢిల్లీలో వుంటారు.

సమితి సేవల రాకకు ఆజాద్ కాశ్మీర్ వైముఖ్యం

తమకు చెప్పకుండా ఒప్పందాలు తగవని నూన్‌కు ముస్లింమహాసభ హెచ్చరిక

రావల్‌పిండి, జనవరి 9:— ఆజాద్ కాశ్మీరుకు సంబంధించినంతవరకు ఏటువంటి ఒప్పందాలనుగాని చేసుకునే అధికారం పాక్ విదేశాంగమంత్రికి లేదని, భద్రతామండలిలో ఈ ప్రాంతాన్నిగురించి ఎటువంటి ఒప్పందాన్ని ఆయన చేసుకోడానికి వీల్లేదని ముస్లిం మహాసభ కార్యదర్శి ఖ్వాజా గులాం దీన్ వానీ నేడు విశదంచేశారు.

ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వం ఆమోదాన్ని పొందకుండా శ్రీ నూన్ అక్కడ ఎటువంటి ఒప్పందాలు చేసుకున్నా మేము వాటిని ఆమోదించము అని గూడా శ్రీ వానీ చెప్పారు.

శ్రీ నూన్ ఈమధ్య లండన్‌లో మాట్లాడుతూ, భారతదేశం అంగీకరించక పోయినా, సమితి సేవలను "ఆజాద్ కాశ్మీర్" లో నిల్పడానికి తాము ఆమోదిస్తామని, అక్కడినుంచి పాక్ సైన్యాలను ఉపసంహరిస్తామని అన్నారు. ఆయన ఈమాటలను వ్యాఖ్యానిస్తూ శ్రీ వానీ ఈ మాటలు అన్నారు.

ఈయన ఈ మాటలు చెబుతూ వుండగా లాహోర్‌లోవున్న అమెరికా కాన్సల్ జనరల్ శ్రీ స్పెంగ్లర్ రావల్‌పిండికి వచ్చి, ముస్లిం మహాసభ అధ్యక్షుడు సర్దార్ ఇబ్రహీంను కలుసుకొని మాట్లాడారు. వీరిద్దరి మధ్య ఒక గంటసేపు సమాలోచనలు జరిగాయి. శ్రీస్పెంగ్లర్ ముజఫరాబాద్ వెడతారని గూడా తెలుస్తున్నది. "ఆజాద్ కాశ్మీర్" ప్రభుత్వం అక్కడే వుంది.

సింగపూర్ స్వాతంత్ర్య చర్చలు ఫలించాలి

లేకపోతే ప్రమాదమని లిమ్ హెచ్చరిక

సింగపూర్ జనవరి 9: సింగపూర్ స్వాతంత్ర్యం పై మార్చి 11 న లండన్‌లో ప్రారంభం కానున్న చర్చలు విఫలం అయ్యేపక్షంలో, యిక్కడి ప్రజాస్వామ్యకక్షులు అణగారిపోతాయనీ, యీ పరిస్థితి విద్రోహశక్తులని విజృంభణకు దోహదం కలిగిస్తుందనీ, సింగపూర్ ప్రధాని శ్రీ లిమ్ యూహాక్ హెచ్చరించారు.

ఇటీవలి తమ లండన్ పర్యటనపై శాసనసభలో ప్రసంగిస్తూ శ్రీ లిమ్ యింకా యీ విధంగా చెప్పారు: "మాజీ మంత్రి శ్రీ జేవిడ్ మార్షల్ రాయబారం విఫలం అయినప్పుడే దేశంలో బాగా అశాంతి చెలరేగింది. ఈసారి చర్చలైనా ఫలవంతంకాని పక్షంలో, ప్రజలు నిభాయించుకోవటం దుస్తరం అవుతుంది."

"క్రిందటి 'మెర్డేకా' రాయబార వర్గ చర్య, పునరావృత్తం కావాదని నిశ్చయించుకున్నాను. అన్ని పక్షాల ప్రతినిధులతో ఒక సమష్టి రాయబార వర్గాన్ని రూపొందించే నిమిత్తం, త్వరలో ఒక అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నాను" అని శ్రీ లిమ్ యూహాక్ అన్నారు.

హంగరీ ప్రభుత్వంలో మార్పులు

బుడాపెస్టు, జనవరి 9: హంగరీ కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులు దేశంలోని రాజకీయ సమస్యలను పరిష్కరించుకునే ఉద్దేశంతో, ఇతర పార్టీల నాయకులతో సమాలోచనలు ప్రారంభించినట్లు ఇక్కడికి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

కమ్యూనిస్టుపార్టీ తాలూకు శ్రీ పెరాస్ జేవిడ్, శ్రీ రస్‌పార్ ఫయోరీలు, హంగరీ సోషల్ డెమొక్రాట్లతోను, చిన్న రైతుల పార్టీతోను, రైతుల పార్టీతోను సమాలోచనలు ప్రారంభించారు. ఈ మూడుపక్షాలు 1945 నుంచి 1947 దాకా హంగరీలో అధికారంలో వున్నాయి.

ఇప్పుడు కమ్యూనిస్టులు ఈ మూడు పార్టీలలోను చిన్న రైతుల పార్టీని (స్మాల్‌హోల్డర్స్), రైతుల పార్టీని మాత్రమే ప్రభుత్వంలో చేర్చుకునేటట్లు కన్పిస్తున్నారు. ఎవరు ప్రభుత్వంలోచేరినా, వారు దేశంలో కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన్ని అంగీకరించాలి.

చైనాను జపాను గుర్తించదు

టోక్యో, జనవరి 8: చైనా ప్రభుత్వాన్ని జపాను గుర్తించదని జపాను విదేశాంగమంత్రి శ్రీ నొబుసుకే కియిహి నేడు విశదం చేశారు.

స్వతంత్ర కాముక దేశాలనుండి జపాను దూరంకాదని, కొన్ని దేశాలకు మల్లే తాటస్థ్యాన్ని వహించదనికూడా ఆయన ఈ సందర్భంలో చెప్పారు.

హంగరీలో రష్యా ప్రమేయం

పరిశీలన సంఘం వేయాలని సమితి నిర్ణయం

న్యూయార్కు, జన 9: హంగరీలో రష్యా ప్రమేయాన్ని గురించి విచారించడానికి సమితి, 5 గురు సభ్యులతో ఒక పరిశీలక సంఘాన్ని నియ్యాలన్న అమెరికా తీర్మానాన్ని సర్వసభ్య సమావేశం నేడు ఆమోదించింది.

ఈ తీర్మానాన్ని అనుసరించివేసే ఈ సంఘంలో బర్మా, ట్యునీషియా, ఉరుగ్వే, డెన్మార్క్, ఆస్ట్రేలియాలకు సభ్యత్వం వుంటుందని తెలుస్తున్నది.

ఈ సమస్యను గురించి సమితి చేసిన తీర్మానాలలో ఇది 11 వది.

దక్షిణ ఆఫ్రికా భారతీయ సమస్య

ఐదు రాజ్యాల తీర్మానానికి సమితి సంఘం ఆమోదం

న్యూయార్కు, జనవరి 9: దక్షిణ ఆఫ్రికా భారతీయులను గురించి భారత దేశం, పాకిస్తాన్, దక్షిణ ఆఫ్రికాల మధ్య సమాలోచనలు జరగాలనే తీర్మానాన్ని సమితి ప్రత్యేక రాజకీయ సంఘం నేడు 49 ఓట్లలో ఆమోదించింది. 11 రాజ్యాలు తటస్థంగా వున్నాయి. వ్యతిరేకంగా ఒక్క ఓటు గూడా పడలేదు.

ఇండోనీషియా ప్రభుత్వ స్థితి

ముస్లిమ మంత్రుల ఉపసంహారం

జకార్తా, జనవరి 9: ఇండోనీషియాలో డా॥ అలీశాస్త్రామిజయో ప్రభుత్వంలోవున్న తన రుగురి సభ్యుల్ని ముస్లిమవోస్లిం పక్షం నేడు ఉపసంహరించివేసింది.

వీరు, నాథాతున్ ఉలేమా, జాతీయవాదులు కలిసిన మిశ్రమ ప్రభుత్వం ఇంతవరకు ఇక్కడ నడుస్తున్నది. ఇందులో జాతీయవాదుల్ని, ఉలేమావారిని కేంద్ర ప్రభుత్వాన్ని రద్దుచేయాలని ఒప్పించాలని ఈ ముస్లిమ పక్షం ప్రయత్నించి విఫలమైంది. అందుచేతనే తన సభ్యుల్ని ప్రభుత్వంలోంచి ఉపసంహరించింది.

ఈ పరిస్థితిలో డా॥ సుకర్నో, సైన్యముగూడా ప్రభుత్వాన్ని బలపరుస్తారనే పరిశీలకులు అంటున్నారు.

హైదరాబాదు వార్తలు

హైదరాబాదు, జనవరి 29: సమాజ వికాస కేంద్రాల కేంద్ర మంత్రి శ్రీ ఎస్. కె. డే నిన్న రాజేంద్రనగర్ గ్రామసేవక శిక్షణాకేంద్రమును దర్శించారు. ఇవ్వాళ ఫాద్ నగర్ సమాజ వికాసఖండమును చూచి మధ్యాహ్నం తిరిగి వచ్చారు.

నెల్లూరుజిల్లా, కందుకూరు, నెల్లూరు, కావలి తాలూకాలలోని 16 గ్రామాలకు రు 14 లక్షలవరకు ఖర్చు అయ్యే విద్యుచ్ఛక్తి సప్లయిస్కీమును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసింది.

జనవరి 2 తేదీనుండి పించను తీసుకున్న ప్రధాన ఇంజినీరు శ్రీ సి. శేషావతారంనుండి ప్రజారోగ్యం, ప్రసార విభాగములను భవనముల ప్రధాన ఇంజినీరు శ్రీ బాలపర్ షాద్ స్వీకరించారు.

దేనా బ్యాంక్

షేపరరిన్ నాన్‌జి బ్యాంకింగ్ కం. లిమి.

స్థాపితము 1938

63 ఆఫీసులు 14 సేఫ్ డిపాజిట్ వాల్టులు కలవు.

అనుమతి పొందిన మూలధనము	రూ.	ఒక కోటి
చందా వేసిన & చెల్లించిన	„	50 లక్షలు
రిజర్వు నిధులు	„	34½ లక్షలు
డిపాజిట్లు (31-12-56)	„	19¼ కోట్లు పైగా
వర్కింగు ఫండ్లు	„	24½ కోట్లు „
మొత్తం అకౌంట్లు		ఒక లక్ష „

బొంబాయిలో 19 ఆఫీసులు, సౌరాష్ట్రలో 12, గుజరాత్‌లో 17, మహారాష్ట్రలో 11, మధ్యప్రదేశ్, కలకత్తా, ఢిల్లీ & మద్రాసులలో ఒక్కొక్క ఆఫీసు కలవు.

సామాన్య బ్యాంకింగ్ వ్యాపారము జరుపబడును

మద్రాసు బ్రాంచి: 149, అన్నాపిళ్లై వీధి, జి. టి. } ప్రవీణ్‌చంద్ర వి. గాంధి. మేనేజింగ్ డైరక్టర్.

Kirloskar

ఇనుప నేగులు

అనేక విధములు దొరకును

కిరలోస్కర్ నేగులు ఈదేశముందల ప్రఖ్యాతము చందినవి. వాటి నిర్మాణము బహు ధారుఢ్యము గాను, శాస్త్ర రీతిగా నిర్మించబడి యుండటవల్ల, అనేక సంవత్సరముల వరకు ఉపయుక్తములుగా ఉన్నవి.....

కిరలోస్కర్ బ్రదర్స్ లి., కిరలోస్కర్ వాడి సతారా జిల్లా.

ఆ దగ్గును అణచండి-ఆ గొంతుపుండుకు ఉపశమనం కలిగించి మాన్పండి-రొమ్ము, శ్వాసకోశ బాధలను వెంటనే తొలగించండి

పెప్స్ కొనండి.

PEPS

జగద్విఖ్యాత గాంచిన గొంతు, రొమ్ము టేబ్లెట్లు.

మందు లమ్మేవారి అందరివద్దా లభిస్తాయి.

పెప్స్ టేబ్లెట్లు గొంతు, రొమ్ము బాధలతోబాటు ఇతర పొరములు కలిగి మీరు పెప్స్‌ను వినియోగించినపుడు ఈ పొరములు అవిరిఅయి, మీ శ్వాసద్వారా

రాజమండ్రి, బెజవాడ, గుంటూరు, మద్రాసు, హైద్రాబాదు పిలుపు ననుసరించి రాక!
హైద్రాబాద్ తేదీ మార్పును గమనించండి.

కవిరాజ్ పండిత దుర్గాదత్త శర్మ. వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత "నవరత్నకల్ప" కనిపెట్టినవారు ఇండియాలోని ముఖ్య నగరాలకు ప్రతి నెల విచ్చేసెదరు.

• రాజమండ్రి •
ప్రతినెల 11-వ తేదీ (ఉ॥ 7-30 నుండి సా॥ 5 వరకు) శాంతి నివాస్ ఫోన్: 22-A

• విజయవాడ-2 •
ప్రతినెల 12 తేదీ వెల్‌కంహోటల్: సుమతి బిల్డింగ్, గాంధినగర్ ఫోన్: 286

• గుంటూరు •
ప్రతినెల 13 వ తేదీ, ఉదిపి శ్రీ కృష్ణ భవన్, స్టేషన్ రోడ్డు ఫోన్: 181

• మదరాసు •
ప్రతి నెల 14, 15 అంబాసిడర్ హోటల్, 151 మౌంట్‌రోడ్. ఫోన్: 84291

• హైద్రాబాదు •
ప్రతి నెల 27 తేది. తాజ్‌మహల్ హోటల్ కింగ్ కోఠీ రోడ్. ఫోన్: 5591

సంప్రదింపు వేళలు: ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు, సా॥ 4-0 నుండి రాత్రి 7-30 వరకు విలువైన వైద్య సలహా పొందుడు. వేళలు తప్పకుండుటకు వీలానంలో పెట్టుదుడు.

"నవరత్న కల్ప వాడండి"
వజ్రాలు, మాణిక్యాలు, ముత్యాలు, పగడాలు, పచ్చలు, గోమేధికములు, నీలమణులువగైరా తొమ్మిది విలువగల రాళ్లు కలిసినది.
నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు పోదకాలు, భగందరము, బొల్లి, నాడీ వ్రణము, మూలవ్యాధి, ఉబ్బసం, రక్త దోషం, దీర్ఘవ్యాధులు, నూన్నవ్యాధులు పోగొట్టి, పూర్ణారోగ్యం ఇచ్చుటలో సాటిలేనిది.
ఉచిత లిటరేచరుకు క్యాంపుల అడ్రసుకు వ్రాయండి.
NAVRATNA KALPA PHARMACY
Jullundur City (India)
Grams: "Navratna"

(మద్రాసులో)
చిత్ర, మహారాణి, ఉమ, రాజకుమారి.
ప్రముఖవటురు రేలంగి ఉత్తమంగానటించిన
పెంకిపెళ్లాం
(తమిళంలో)
"కన్నియిన్ కడమై"
దర్శకుడు: ఎన్. జి. రామారావు. రేలంగి, తాజమలోవచ, శ్రీరంజని.
రోజూ 3 ఆటలు.
సుబ్బురిలీజ్.

సికిందరాబాదు కార్పొరేషన్ బడ్జెట్

రు 54 వేలు లోటు

ప్రజా సౌకర్యాలకు రు 9 లక్షలు కేటాయింపు

హైదరాబాదు, జనవరి 8:— సికింద్రాబాదు కార్పొరేషను నిన్న ప్రత్యేకంగా మేయరు శ్రీ ముకుందరాజు మలానీ అధ్యక్షతను సమావేశమై 1957-58 సంవత్సరం తాలూకు ఆయ వ్యయముల అంచనాలనుఆమోదించింది.

స్థాయిసంఘం అధ్యక్షుడు శ్రీ గాజేపల్లి జగన్నాథము సమర్పించిన లెక్కల ననుసరించి కార్పొరేషన్ ఆయవ్యయములలో రు 54,342 లు లోటు తేలింది. ప్రస్తుత పన్నుల సరళిలో మార్పు ఏమీ లేదు. రస్తాలు, మురుగుకాల్వలు, నీటి సరఫరా దీపాలలాంటి ప్రజాసౌకర్యాల ఏర్పాటుకు తొమ్మిది లక్షల రూపాయలు కేటాయించారు.

సంగ్రహంగా ఆయ వ్యయముల స్వరూపం ఇల్లావుంది:

అంచనా వేసిన వరుసూనం — రు 21,40,250
10% వొ॥న నిర్బంధంగా పాదుపు చేయవలసింది — రు 2.14,025
వినియోగానికి లభించే మొత్తం — రు 19,26,225
ప్రభుత్వ విరాళం — రు 3,26,572
మొత్తం — రు 22,52,797
అంచనా ప్రకారం వ్యయం — రు 25,21,164
లోటు — రు 2.68,367
10% వొ॥న నిర్బంధ పొదుపు — రు 2,14,025
నికరం లోటు — రు 54,342

శ్రీయుతులు కె. వి. అబ్బయ్య, వేద ప్రకాశ్, బి. మల్లికార్జునరావు, మహమ్మదు సిద్దిక్, ఎ. విశ్వనాథరావు పౌరులకు సౌకర్యాలు ఎక్కువ చేయాలని వాదించారు. శ్రీ సి. సత్యనారాయణ మాట్లాడుతూ వున్నంతలో కార్పొరేషన్ మంచి పని చేస్తూవుందన్నారు.

కొళాయిలకు మీటర్లు

హైదరాబాదు పౌరులకు ప్రభుత్వ హెచ్చరిక

హైదరాబాదు, జనవరి 8: హైదరాబాదునగరంలో మీటర్లు లేనట్టి నీటి పంపులకు వినిమయదారులే 1957 జూన్ 30 వ తేదీవరకు పొడిగించిన గడువులోగా, మీటర్లను కట్టించుకోవాలని ప్రభుత్వం ఉత్తరువు చేసింది. ఆ గడువులోగా ఎవరేగాని మీటర్లను యేర్పాటు చేసుకొని పత్రంలో అట్టివారికి నీటి సరఫరా మానివేయడం జరుగునని కూడా ప్రభుత్వం హెచ్చరించింది.

తెలంగాణాలో అభివృద్ధి పనులు

పుల్లారెడ్డి ప్రశంస

హైదరాబాదు, జనవరి 9: తెలంగాణా ప్రాంతంలోని సమాజాభివృద్ధి కేంద్రాల పర్యవేక్షణలో అభివృద్ధి పనులు జరుగుతున్న ప్రాంతాలలోని ప్రజల ఉత్సాహాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఓ. పుల్లారెడ్డి ప్రశంసించారు.

తెలంగాణాలోని సమాజాభివృద్ధి కేంద్రాలలో జరుగుతున్న పనులను శ్రీ పుల్లారెడ్డి మూతుగోజులు తనిఖీ చేసి వచ్చారు. బీబీనగరం, భువనగిరి, రాయగిరి, యాదగిరి, కేంద్రాలను ఆయన చూచారు. యువజన కేంద్రాలలో జరుగుతున్న కృషిని ముఖ్యంగా రాయగిరి యువజనుల ఉత్సాహాన్ని శ్రీ పుల్లారెడ్డి ప్రశంసించారు.

వరంగల్లులో స్థానిక సమస్యల విషయమై జిల్లాఅధికారులతో శ్రీ పుల్లారెడ్డి సంప్రతింపులు జరిపారు. ఖమ్మం పరిసరాలలోని జాతీయవికాస కేంద్రాలను కూడా ఆయన తనిఖీచేశారు. ఖమ్మంలో అధికారులకు వసతి సౌకర్యాలు తక్కువగా ఉన్నవని ప్రధాన కార్యదర్శికి తెలియజేశారు. పాలేరు అభివృద్ధి కేంద్రాన్ని, నూర్యాపేటతాలూకాలో నలభైవేల ఎకరాలను సాగుచేసే మూసీ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆయన చూచారు. మొత్తంమీద తెలంగాణా ప్రాంతంలోని అభివృద్ధి కేంద్రాలలో ప్రజల ఉత్సాహాన్ని శ్రీ పుల్లారెడ్డి ప్రశంసించారు.

విద్యార్థులకు మంత్రి సంజీవయ్య సలహా

హైదరాబాదు, జనవరి 9: ఆట పాటలోనే కాక చదువు సంధ్యల్లో కూడా ప్రథమశ్రేణి బహుమతులను సంపాదించడానికి యత్నించవలసిందిగా సర్ విలియమ్ కార్టర్ ఉన్నత పాఠశాల విద్యార్థులలో ఆటల పోటీలలో నెగ్గిన వారికి బహుమతులను పంచిపెడుతూ, సహకారశాఖ మంత్రి శ్రీ సంజీవయ్య సలహా చెప్పారు. వినయం లేకపోతే విద్య రాణించదు. వినయంతోపాటు క్రమశిక్షణ కూడా అవసరమని మంత్రి చెప్పారు.

హైదరాదు, జనవరి 8: ఇది వరకు భారతదేశాదులో ఎక్సైజు కమిషనరు కార్యాలయం ఉన్న భవనానికి మారిన హైదరాబాదు జిల్లా కలెక్టరు కార్యాలయానికి 3004 టెలిఫోను నెంబరు కేటాయించారు.

పాగాకు పరిశీలనకు త్వరలో సంఘం ఏర్పాటు

వ్యవసాయశాఖమంత్రి తిమ్మారెడ్డి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

ఏలూరు, జనవరి 6: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలోనే పొగాకు పరిశీలన సంఘం నియమించనున్నదని, రాష్ట్రంలోని పొగాకు విక్రయ సంస్థలకు ఆ సంఘంలో తగిన ప్రాతినిధ్యం ఇవ్వడం అవుతుందని రాష్ట్రప్రభుత్వ వ్యవసాయ శాఖమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నిన్న ఇక్కడ ప్రకటించారు.

పరిశీలన సంఘం నియుక్తమై తన నివేదిక ప్రభుత్వానికి సమర్పించేలోగా రప్పా కోరిన విధంగా పొగాకు ఎగుమతి చేసే నిమిత్తం పొగాకు ఉత్పత్తిదారుల సహకార సంఘాల నిర్మాణం చురుకుగా జరుగవలసి ఉన్నదని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

గత సాయంకాలం ఇక్కడ జరిగిన ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల పొగాకు విక్రయ సంస్థల ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, శ్రీ తిమ్మారెడ్డి పై విధంగా చెప్పారు.

పొగాకు ఉత్పత్తిదారుల సహకార సంఘాలు తగు చేతనాలుఇచ్చి, వ్యాపారానుభవం కలిగిన సమర్థులను తమ కార్యనిర్వాహకులుగా నియమించుకొనడం అవశ్యకమని కూడా వ్యవసాయశాఖామంత్రి సూచించారు.

తరువాత శ్రీ తిమ్మారెడ్డి ఆంధ్రదేశం నుంచి ఎగుమతి చేయగలిగిన వ్యవసాయోత్పత్తుల విషయం గురించి ప్రతినిధులతో చర్చించారు. మార్కెటింగు సంస్థల ఆధీనంలో కొబ్బరికాయలు, మిరపకాయలు, పసుపు విక్రయం కూడా వుంచాలని ప్రతినిధులు మంత్రికి సూచించారు. పాకిస్తాన్‌కు ఎగుమతి నిలచిపోయినందున పసుపు ధర పడిపోయిందని వారు నివేదించారు.

ఈవిషయమై కేంద్ర ప్రభుత్వంతో చర్చించగలమని, భారత ప్రభుత్వం ఉత్పత్తిదారుల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొనకుండా ఆకస్మికంగా ఎగుమతులు నిలిపివేయడానికి అనుమతించడంవల్ల ఉత్పత్తిదారులు నష్టపడడమే కాకుండా మధ్య దళారులువిశేషంగా లాభాలు పొందడానికి అవకాశం ఏర్పడినదని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

వ్యవసాయశాఖమంత్రి ఇంకా ఇలా చెప్పారు: "పొగాకు మార్కెటింగు సంస్థలు వివిధజిల్లాలలో వివిధమైన రేట్ల ప్రకారం రకములు వసూలు చేస్తున్నవి. ఆవిధంగా కాకుండా అన్ని సంస్థలు చట్టంలో సూచించిన గరిష్ఠ ప్రమాణాన్నే అనుసరించి రకములు వసూలుచేసినట్లయితే, ఆవిధంగా అదనంగా లభించేడబ్బు తిరిగి పొగాకు పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన పనులు చేయడానికి ఉపయోగపడుతుంది.

"ప్రతిజిల్లాలోను పొగాకు మార్కెటింగు సంస్థలు 'రీడ్రయింగు' యంత్రాలు సెలకొల్పి ఆ భాగ్యతకూడా మేనిర్వహించినే పొగాకు ఉంటుంది. గుంటూరు, తూర్పుగోదావరి జిల్లాలలో ఇతరులు సెలకొల్పిన 'రీడ్రయింగు' యంత్రాలు ఉన్నవి. ముందుగా కృష్ణాజిల్లాలో అట్టి సదుపాయం కల్పించడానికి ఆజిల్లా మార్కెటింగు సంస్థకు అవసరమైన మొత్తాన్ని గుంటూరు సంస్థ ఋణంగా ఇస్తేమంచిది. పశ్చిమ గోదావరిజిల్లా విషయం తరువాత ఆలోచించవచ్చు."

అప్పులు యివ్వడంలేదు

ప్రస్తుతం పొగాకుమీద బ్యాంకులకు రాష్ట్రం ఆర్థిక సంస్థ (పైనాన్సింగు కార్పొరేషనీ, కూడా ఋణాలు) ఇవ్వడంలేదని ప్రతినిధులు మంత్రికి నివేదించారు. "రీడ్రై చేసి పొగాకు నిలువచేయడానికి తగు సౌకర్యాలు కల్పించితే, అట్టి పొగాకు మీద నూటికి ఒకవంతువరకు అయినా ఋణాలు ఇవ్వడం జరుగవచ్చు" నని శ్రీ తిమ్మారెడ్డి సూచించారు.

విక్రయశాలలు ఏర్పాటుచేయడానికి భారతప్రభుత్వం మార్కెటింగు సంస్థలకు తలా ఒక లక్ష రూపాయలు మంజూరుచేసినదని రాష్ట్రప్రభుత్వం కూడా తగినంత ఆర్థికసహాయం చేయకపోతే ఆ గ్రాంటు మురిగిపోయే ప్రమాదం ఉన్నదని ప్రతినిధులు తెలియపరచారు.

మార్కెటింగు చట్టం 11 వ నిబంధన క్రింద కొబ్బరికాయలమీద సెస్సు చేయడానికి అనువుగా ఆ నిబంధన సవరణ చేసే విషయాన్ని సానుభూతితో పరిశీలించడానికి శ్రీ తిమ్మారెడ్డి వాగ్దానంచేశారు.

వేరుసెనగ విషయంలో చేతితో ఏరిన ప్రత్యేక పరిమాణం కలిగిన గింజల ఎగుమతికి అధికమైన అవకాశాలు ఉన్నదని సూచిస్తూ, వేరుసెనగ కాయల ఎగుమతిలో ఆంధ్రరాష్ట్రానికి రావలసినంత కోటా వచ్చేటట్లు చేయడానికి భారతప్రభుత్వంలో సంప్రదించగలమనికూడా వ్యవసాయశాఖ మంత్రి చెప్పారు.

రాష్ట్ర రవాణా నిర్వహణ సంస్థ

హైదరాబాదు, జనవరి 9: రాష్ట్ర రవాణా సౌకర్యాల నిర్వహణ వ్యవహార సంస్థను, ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అందులో ఈ క్రింది వారు సభ్యులు: 1, అభ్యర్థుడు రాష్ట్ర రవాణాసౌకర్యాల శాఖ కమిషనరు. 2: రవాణాదారులశాఖ ప్రధాన ఇంజనీరు 3. రవాణ్యపోలీసు-రైల్వే పోలీసు శాఖ డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరల్.

మోటారు పనివారి తగాదాలు

హైదరాబాదు, జన 8: విజయవాడలోని గోపాలకృష్ణా రవాణా సంస్థ యజమానికీ ఆ సంస్థ అజమాయిషీలోని కండక్టరు శ్రీ జి. కోటేశ్వరరావుకూ వచ్చిన వివాదాన్ని హైదరాబాదులోని పారిశ్రామిక వివాదాల పరిష్కార న్యాయస్థానానికి ప్రభుత్వం పంపించింది. పనిలోంచి శ్రీ కోటేశ్వరరావును 6-1-56 నుంచి తొలిగించినందున ఈ తగాదా వచ్చింది.

గుంటూరుజిల్లా నరసరావుపేటలోని లారీ యజమాని శ్రీ అనిసెట్టి కోటిలింగంకూ ఆ లారీ డ్రైవరు శ్రీ సెల్లూరి వీరయ్యకూ వచ్చిన తగాదాను హైదరాబాదులోని పారిశ్రామిక వివాదాల పరిష్కార న్యాయస్థానానికి ప్రభుత్వం పంపించింది. శ్రీ వీరయ్యను బర్తరఫ్ చేసినందున ఈ తగాదా వచ్చింది.

గన్నవరం ఉద్యోగుల సాంస్కృతిక సభ

గన్నవరం, జన 7: విమానాశ్రయం స్థలంవద్ద గ్రామంలోని వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగుల సాంస్కృతిక సమావేశం గత నెల 30 న జరిగింది. శ్రీ కె. అంజయ్య అధ్యక్షతవహించారు.

శ్రీ తుర్లపాటి పూర్ణచంద్రరావు ప్రార్థన చేశారు. శ్రీ కె. సూర్యప్రకాశరావు, శ్రీ యన్. వి. సత్యమూర్తి, శ్రీ పూర్ణచంద్రరావు, గేయాలు గానం చేశారు.

"గాంధీతత్వం"గురించి శ్రీయుతులు, సి. హెచ్. యల్. నరసింహం, యల మంచి వ్యాసకుమార్, గన్నె వెంకటేశ్వరరావు, ఉపన్యసించారు.

విద్యార్థులకు రెడ్‌క్రాస్ శిక్షణ

హిందూపురం శిబిరం సమాప్తి

హిందూపురం, జనవరి 6: పురపాలక ప్రాథమిక పాఠశాలలో జూనియర్ రెడ్‌క్రాస్ శిబిరం యీ నెల 1 తో ముగిసింది. శ్రీ కల్లూరు సుబ్బరావు ముగింపుసభకు అధ్యక్షత వహించారు.

శ్రీ యన్. భీమప్ప స్వాగతమిచ్చారు. శ్రీ జి. రామకృష్ణయ్య అభ్యర్థులచే ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీ వి. వి. సుబ్బయ్య మాట్లాడుతూ రెడ్‌క్రాస్ శిక్షణ పొందిన వారు సేవాసక్తి భాగా అలవర్చుకోవాలని కోరారు. శ్రీ సయిద్ అహమ్మద్ మాట్లాడుతూ గోనులకు, బాధితులకు, సేవ చేయడానికి రెడ్‌క్రాస్ కల్పిస్తున్న అవకాశాలను వివరించారు. పెద్దలు తమ పిల్లలను యీ శిక్షణకై ప్రోత్సహించాలని, ప్రభుత్వంకూడా వీరికి సహకరిస్తుందని అన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఆర్. యస్. రాఘవులుచెట్టి రెడ్‌క్రాస్ శిక్షణ ఆవశ్యకత తెలిపారు. శ్రీ దొంతి భీమయ్య చెట్టి హిందూపురంలో రెడ్‌క్రాస్ కృషిని వివరించారు.

విచిత్రవేషధారణ, నాటికలు ప్రదర్శించారు. శిబిరంలో తయారైన వస్తువులు అమ్మగా రు. 49 లభించాయి. శ్రీ టి. నారాయణస్వామి శిబిరని వేదిక సమర్పించారు. శ్రీ సి. రామారావు వందన మర్పించారు.

చౌడుకుపల్లి, జనవరి 7: ఇక్కడికి సమీపంగా ఉన్న బలుసుల వారిపాలెంలో నిన్నరాత్రి చౌడుకుపల్లి పోలీసులు ఒకరిని అరెస్టుచేసి, అతని వద్ద 2గాలనుల సారా శవపరచుకున్నారు. (స్వ. వి.)

రైళ్ల రాకపోకలలో ఆలస్యం

సత్తెనపల్లి, జనవరి 7: ఒకవారం రోజులుగా సత్తెనపల్లి రైల్వేస్టేషనుకు సాయంకాలం 4 గంటలకు రావలసిన బండ్లు రాత్రి 7, 8 గంటలకు వస్తున్నవి. అంకుచేరి స్టేషనునుంచి గ్రామానికి వచ్చేరోడ్డుమీద కొంగతిన్నాలు అధికమైనవి. దానికితోడు రైలుస్టేషనులో బల్బులు మాడిపోవడంచేత చీకటిలో ప్రయాణీకులకు చాలా ఇబ్బందిగా ఉన్నది.

రాజమండ్రికి రావలసిన బండ్లుకూడా ఒక నెలరోజులుగా చాల ఆలస్యంగా వస్తున్నవని దానివల్ల ప్రయాణీకులకు చాల ఇబ్బంది కలుగుతున్నవని ఆంధ్రపత్రిక రాజమండ్రివిలేఖరి తెలియపరచుతున్నారు. ఈ ఆలస్యానికి కారణం తెలియడంలేదు. (స్వ. వి.)

లక్షలాది ప్రజలు వాడునది/
గుణమునకు-పరిమళకు
జామూ ఆయిల్
అమర్‌కోస్ అనుబంధ కాస్మెటిక్స్ వారి ఉత్పత్తులకు బలమునకు
AMARCOSE
జామ్నాస్వీలర్
ZAMA INHALER
జామూ రబ్
జామూ ఆయిల్ & రబ్ జలుబుకు, దగ్గుకు తలనొప్పులకు
అమర్‌చంద్ కోబాచంద్
కమిషనులు P.B. 510. మదరాసు-3

నేడే
శ్రీ కృష్ణా, గెయిటీ, రాక్సీ - మద్రాసులో
ఆంధ్రలో అఖండ విజయము గాంచిన
"ముద్దుబిడ్డ"
తమిళంలో
"వలర్తపాశమ్"
అను పేరులో విడుదల
తారాగణం:
జమున, లక్ష్మీరాజ్యం, నాగయ్య, మాస్టర్ వెంకటేశ్.
రోజూ 3 ఆటలు
సుబ్బురిలీజ్



Printed and Published for Nageswara Rao Estates private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.